## పంచాయతీ నుండి పార్లమెంట్ వరకు మహిళలకు సీట్లు

**-ఓబిసి తెలంగాణ చైర్ పర్సన్ భాగ్యలక్ష్మి**

**కొడంగల్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** పంచాయతీ నుండి పార్లమెంట్ వరకు అన్ని వర్గాల మహిళలకు సీట్లు కేటాయించాలని ఓబిసి తెలంగాణా చైర్‌పర్సన్, ఓబిసి తెలంగాణా అరెకటిక సమాజ్ కన్వీనర్ యం.భాగ్యలక్ష్మి డిమాండ్‌చేశారు. శుక్రవారం కొడంగల్‌లో జాతీయ ఆదివాసీ గిరిజన ఫెడరేషన్ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు ఎ.రమేష్‌తో కలిసి మహిళాసింహగర్జన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా అమె మాట్లాడుతూ ఓబిసి సెంట్రల్ కమిటీ, జాతీయ బిసి మహిళాసమాఖ్య అనుబంధ సంఘాలు సంయుక్తంగా మే20న సరూర్‌నగర్ స్టేడియం చాకలి ఐలమ్మ ప్రాంగణంలో నిర్వహిస్తున్న మహిళా సింహగర్జనసభను విజయవంతంచేయాలని పిలుపునిచ్చారు. మహిళలకు ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో కూడా ప్రత్యేక రిజర్వేషన్‌లు అమలు చేయాలని అన్నారు. పంచాయతీ నుంచి పార్లమెంట్ వరకు అన్నివర్గాల మహిళలకు దామాషా ప్రకారం సీట్లు కేటాయించాలని, అలాగే నామినేటెడ్ పోస్టుల్లో కూడా సగభాగం పదవులు ఇవ్వాలని డిమాండ్ చేవారు. తెలంగాణా ఉద్యమంలో పాల్గొన్న మహిళలను గురి ంచి వారికి 500గజాల ఇంటిస్థలాలు ఇవ్వాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

# వార్త

## మోడీపై అనుచితవ్యాఖ్యలు చేసినవారిపై చర్యలు తీసుకోవాలి

**-బిజెపి చేవేళ్ల మండల నాయకుడు కుంచం శ్రీనివాస్**

**చేవేళ్ల, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** ప్రధాని మోడీపై అనుచిత వ్యాఖ్యలు చేసినవారిపై చట్టరీత్యాచర్యలు తీసుకోవాలని బిజెపి చేవెళ్ల మండలనాయకుడు కుంచం శ్రీనివాస్ డిమాండ్‌చేశారు. శుక్రవారం బిజెపి చేవెళ్ల మండలశాఖ అధ్యక్షుడు అత్తెల్లి అనంతరెడ్డి ఆధ్వర్యంలో చేవెళ్ల మండల బిజెపి నాయకులు చేవెళ్ల సిఐ శ్రీధర్‌భూపాల్‌కు సామాజిక మాధ్యమాల్లో పోస్టుచేసినవ్యక్తిపై చర్యలుతీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా బిజెపి చేవెళ్ల మండలనాయకుడు కుంచం శ్రీనివాస్ మాట్లాడుతూ జమ్మూలోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడిచేసి హతమార్చడంలో మోడీప్రమేయం ఉందని అనుమానం కలుగుతుందని పూడూరుమండలం మేడిపల్లి కలాన్‌గ్రామానికి చెందిన పత్తి మల్లేష్ సామాజిక మాధ్యమాల్లో వీడియో పోస్టుచేశాడని, పోలీసులు వెంటనే అతనిపై చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధాని మోడీపై అనుచితవ్యాఖ్యలుచేస్తే సహించేదిలేదన్నారు. ఈకార్యక్రమంలో అడ్డెట్ల శ్రీనివాస్, క్రిష్ణాగౌడ్, ఇంద్రాసేనారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, మధుకర్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, జయసింహారెడ్డి, ప్రకాష్, జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

## సీలింగ్ పట్టాభూమి స్వాధీనం




సీలింగ్ పట్టా భూమిలో బోర్డును పెట్టిన రెవెన్యూ సిబ్బంది

**ధారూరు, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:**
సీలింగ్ పట్టా భూమిని శుక్రవారం రెవె న్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రంలోని సర్వే నెంబర్ 197/4 197/5 (విస్తీర్ణం 2.04) గల భూమిని పత్తి అమృతమ్మ కొన్ని సంవత్సరాల క్రితం మండల కేంద్రానికి చెందిన లక్ష్మీ, శెట్టి లలితాదేవికి అమ్మడం జరిగింది. అయితే మళ్లీ తిరిగి అమృతమ్మ తహసీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేయగా, పిఓటి చట్టం 1977 కింద నోటీసులు జారీ చేసిన రెవె న్యూ అధికారులు సర్వేజరిపి ఆభూమిలో బోర్డు ను పెట్టారు. ప్రస్తు తానికి భూమిలో వరిపంట ఉండటంతో పంట కోత తర్వాత భూమిని స్వాధీనం చేసుకుంటామని తహసీల్దార్ తెలిపారు. ప్రస్తుతం ఆభూమి వద్దకు ఇరువర్గాలు ఎవరుకూడా వెళ్ళరా దని సూచించారు. సర్వేలో ఆర్ఐ స్వప్న, అదనపు ఆర్ఐ అంజలి, సర్వేయర్ శ్రీహరి, రెవె న్యూ సిబ్బంది ఉన్నారు.

## ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవాలి

**-ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**



అంబేద్కర్‌కు పూలమాలవేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి

**మాడుగుల, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:**
రాజ్యాంగవిలువలపై ప్రజల్లో అవగాహనపెంచడమే లక్ష్యమని, ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్‌గాంధీ జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ నినాదానికి పిలుపునిచ్చినట్లు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం మాడ్గుల మండలకేంద్రంలో జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ పాదయాత్రలో ముఖ్య అతిథిగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొని మండలకేంద్రంలోని ఇందిరమ్మ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రారంభించిన పాదయాత్రని వాసవి ఫంక్షన్‌హాల్ వరకు కొనసాగించారు. కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆమనగల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బట్టు కిషన్‌రెడ్డి మాజీ జెడ్పిటిసి ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి కొత్త పాండుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య రాజ్యాంగ పరిరక్షణే కాంగ్రెస్ ధ్యేయం

**-ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి**



జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

**బొంరాస్‌పేట్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:**
ప్రజాస్వామ్య, రాజ్యాంగ పరిరక్షణే కాంగ్రెస్ ధ్యేయమని పరిగి ఎమ్మెల్యే వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రామ్మోహన్‌రెడ్డి అన్నారు. టిపిసిసి ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం మండల పరిధిలోని మదన్‌పల్లి గ్రామంలో జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ కార్యక్రమాన్ని ఆ కార్యక్రమ ముఖ్యనిర్వాహకుడు ఫయూమ్ ఖురేషి, మండలనాయకులతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో ఆపార్టీ ముఖ్య నాయకులు రాజేష్‌రెడ్డి, నందారం ప్రశాంత్, గండీడ్ నర్సింలు గౌడ్, రామచంద్రారెడ్డి, జయకృష్ణ, వెంకట్‌రాములుగౌడ్, వెంకట్‌రావు, అవుటి శేఖర్, కృష్ణం రాజు రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

## విద్యార్థినుల వీడియోల వైరల్‌పై ఆందోళన

**-వార్డెన్లపై చర్యలకు డిమాండ్..ఉద్రిక్తత**



కళాశాల ముందు ఆందోళన చేస్తున్న విద్యార్థులు

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:**
విద్యార్థినుల ప్రైవేటు వీడియోలను తీసి హాస్టల్ వార్డెన్ ఇతరులకు పంపిస్తున్నారని ఆరోపిస్తూ విద్యార్థులు ఆందోళనకుదిగారు. ఘట్‌కేసర్ మున్సిపల్ అవుషాపూర్ సమీపంలోని ఇంజనీరింగ్ కళాశాల ముందు శుక్రవారం విద్యార్థులు తరగతులు బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. ఈఘటనకు బాధ్యులైన వార్డెన్లపై చర్యలు తీసుకోవాలని విద్యార్థులు పెద్దపెట్టున నినాదాలు చేయడంతో తీవ్ర ఉద్రిక్తత ఏర్పడింది. ఘట్‌కేసర్ పోలీసులు కళాశాల వద్దకు చేరుకొని పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నించారు. విద్యార్థినుల హాస్టల్ వార్డెన్‌గా విధులు నిర్వహిస్తున్న రూప అనేమహిళ ఇటీవల విద్యార్థినులు స్నానంచేస్తుండగా వీడియోలు తీసి ఇతరులకు పంపినట్లు విద్యార్థినులు గుర్తించారు. శుక్రవారం అనుమానంతో వార్డెన్ ఫోన్ లాక్కొని చూడగా అందులో విద్యార్థినుల వీడియోలు, ఫోటోలు ఉన్నాయి. వాటిని బాయ్స్ హాస్టల్ చీఫ్ వార్డెన్ సత్యనారాయణకు పంపినట్లు గుర్తించి ఆందోళనకు దిగారు. కళాశాలలో అన్ని తరగతులను బహిష్కరించి ధర్నా చేసి వార్డెన్లు రూప, సత్యనారాయణలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వారిని వెంటనే సస్పెండ్ చేసి పోలీసు కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. బాధ్యులపై చట్టపరంగా చర్యలు తీసుకునేవరకు ఆందోళన చేస్తామని విద్యార్థులు స్పష్టంచేశారు. యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లగా ఇద్దరు ఉద్యోగులను తొలగిస్తున్నట్లు ప్రకటించడంలో ఆందోళన విరమించారు. ఈఘటనపై ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ పరుశురాంను వివరణ కోరగా ఫిర్యాదు రాకపోవడంతో ఎలాంటి కేసు నమోదు చేయలేదని, విద్యార్థినుల ఫోటోలు తీయడం చట్టరీత్యా నేరమని ఫిర్యాదు వస్తే కేసు నమోదు చేస్తామని ఆయన తెలిపారు.

# భూవివాదాల పరిష్కారానికే భూభారతి

**-జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి**

**ఆమనగల్లు, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:**
రైతుల సంక్షేమాభివృద్ధి కొరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భూభారతి చట్టం తీసుకువచ్చిందని జిల్లాకలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. భూవివాదాల సమస్యలపరిష్కారానికి భూభారతిచట్టం ఎంతగానో దోహదపడుతుందని ఆయన అన్నారు. ఆమనగల్లు పట్టణంలోని శ్రీలక్ష్మి ఫంక్షన్ హాలులో శుక్రవారం భూభారతి చట్టం2025పై అవగాహన సదస్సు నిర్వహించారు. స్థానిక తహసీల్దార్ సిహెచ్ లలిత అధ్యక్షతన జరిగిన సమావేశానికి కలెక్టర్ సి.నారాయణరెడ్డితోపాటు మార్కెట్‌కమిటీ చైర్మన్ యాట గీతనర్సింహ్మా, డిసిసిబి డైరెక్టర్, పిఏసిఎస్ చైర్మన్ గంప వెంకటేశ్‌గుప్త, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు గూడూరు భాస్కర్‌రెడ్డి, పిఏసిఎస్ వైస్‌చైర్మన్ దోనాదుల సత్యం హాజరైనారు. ఈసందర్భంగా రైతులనుద్దేశిస్తూ కలెక్టర్ నారాయణరెడ్డి మాట్లాడుతూ నూతన చట్టం భూభారతి గురించి క్లుప్తంగా వివరించారు. చట్టం అందులోని అంశాలపై వివరించారు. ప్రజలకు ఎలాంటి భూవివాదాలకు తావులేకుండా రైతులకు సంబంధించిన భూములపై వారికి పూర్తి యాజమాన్య హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం పలు కొత్త అంశాలను పొందుపరుస్తూ ఆర్ఓఆర్ చట్టాన్ని తెచ్చిందన్నారు, ధరణి స్థానంలో కొత్తగా భూభారతి చట్టం అమలుచేస్తున్నట్లు తెలిపారు. భూభారతి 2025చట్టంలో 23సెక్షన్లు, 18 నిబంధనలున్నాయని తెలిపారు. ప్రభుత్వం ఆధార్ తరహాలో భవిష్యత్తులో భూమికి సంబంధించి సర్వే చేసి కొలతలు, హద్దులవంటి సమగ్రమైన వివరాలతో తీసుకురాబోతుందని పేర్కొన్నారు. భూముల రికార్డుల్లో ఏదైనా తప్పులు జరిగి ఉంటే ఈచట్టం ద్వారా సవరణకు అవకాశం కల్పించబడిందన్నారు. భూమి రిజిస్ట్రేషన్, మ్యూటేషన్‌కుముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారుచేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఎకరాకు రూ.2500 మ్యూటేషన్ రుసుము ఉంటుందన్నారు. ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న సాదా బైనామాల పరిష్కారం ఈచట్టంద్వారా వేగవంతం కావడంతోపాటు, వారసత్వ భూముల మ్యూటేషన్‌ను గడువులో పూర్తిచేయడం, హక్కుల సంక్రమణను ఆధికారికంగా నమోదు చేయడం ద్వారా వ్యవస్థ మరింత బలోపేతం, నిబద్ధతతో పని చేస్తుందని కలెక్టర్ తెలిపారు. భూసమస్యల పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ రైతులకు న్యాయబద్ధమైన మార్గం కల్పిస్తోందని తెలిపారు. ఇంటిస్థలాలు, ఆబాది, వ్యవసాయేతరభూములకు హక్కుల రికార్డులతో వ్యవస్థను సమగ్రంగా అభివృద్ధి చేయడంతోపాటు, భవిష్యత్తులో పేద రైతులకు ఉచిత న్యాయసహాయం అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణను శాస్త్రీయంగా చేస్తూనే, మోసపూరితంగా పొందిన ప్రభుత్వ భూములపై పట్టాలను రద్దుచేసే అధికారం ఈ చట్టంద్వారా కల్పించబడిందని, భూభారతి రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారంగా నిలుస్తోందని పేర్కొన్నారు. గ్రామాల్లో మండల వ్యవసాయాధికారుల సహకారంతో రైతువేదికల వద్ద రెవెన్యూ సదస్సులు నిర్వహించి, ఈచట్టంపై అవగాహన కార్యక్రమాలు చేపడతామని, భూసమస్యల పరిష్కారానికి ఎంతో వెసులుబాటు కల్పించే భూభారతి చట్టంపై అవగాహనను ఏర్పర్చుకోవాలని, దీనిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. సదస్సులో రైతులు అడిగిన సందేహాలను కలెక్టర్ నివృత్తిచేశారు. కార్యక్రమంలో అధికారులు ఎంపిడిఓ కుసుమ మాధురి, మున్సిపాలిటీ కమిషనర్ శంకర్‌నాయక్, ఆమనగల్లు మండలఇంచార్జీ వ్యవసాయాధికారి అరుణ కుమారి తదితరులు ఉన్నారు.

**రంగారెడ్డి అర్బన్..**

**మాడ్గుల, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:**
శుక్రవారం జిల్లాలోని కల్వకుర్తి నియోజకవర్గం మాడుగుల, ఆమనగల్ మండలాలలో భూభారతి



భూభారతి చట్టం అవగాహన సదస్సులో మాట్లాడుతున్న కలెక్టర్ సి.నారాయణరెడ్డి

నూతన ఆర్ఓఆర్ చట్టం2025పై మాడుగుల వాసవి ఫంక్షన్‌హాల్, ఆమనగల్ లక్ష్మీగార్డెన్‌లో రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సుకు కల్వకుర్తి నియోజకవర్గం శాసనమండలి సభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి, కలెక్టర్ సి.నారాయణరెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూమి అనేది ఒక రైతు జీవితానికి చాలాపెద్ద ఆధారమని, ముఖ్యంగా భూభారతి చట్టంలో అప్పీలువ్యవస్థ చాలా కీలకమైనదని అన్నారు. రైతుకు అన్యాయం జరిగితే అప్పీల్ చేసుకోవడంద్వారా న్యాయాన్ని పొందవచ్చని, ఆర్డీఓ, జిల్లాకలెక్టర్, సిసిఎల్ఎ స్థాయిలలో అప్పీల్ చేసుకోవచ్చని తెలిపారు. గతంలో గ్రామాలలో గ్రామ పరిపాలన, విఆర్ఓ/వి.ఆర్.ఏ వ్యవస్థ ఉండేవని, వాటిని తొలగించడం ద్వారా గ్రామాలలో సమస్యలపై సమాచారం లేదని తెలిపారు. ప్రభుత్వం అర్హులైనవారిని గ్రామపాలన అధికారి, మండలసర్వేయర్లను నియమించడం జరుగుతుందని తెలిపారు. కల్వకుర్తి శాసన మండలి సభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ ధరణి చట్టంలో భూమి విషయాలలో కుటుంబ సభ్యుల మధ్య గొడవలు జరిగేవని, ఇప్పుడు అలాంటి సమస్య ఉండదని, ప్రతిరైతుకు న్యాయం జరుగుతుందని తెలిపారు. చట్టంలోని అంశాలు, హక్కులపై ప్రతిరైతు అవగాహనకలిగి ఉండాలని తెలిపారు. మాడుగులలోని వాసవి ఫంక్షన్‌హాల్లో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను 34మంది లబ్దిదారులకు కలెక్టర్, ఎమ్మెల్యే చేతుల మీదుగా అందించడం జరిగింది. అంతేకాకుండా స్థానికంగా లంబాడీలకు ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అధీనంలో 54 నూతన బోరు మోటర్లను ప్రభుత్వంనుండి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, కలెక్టర్ చేతులమీదుగా లబ్దిదారులకు అందించడం జరిగింది. ఈకార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, తహసీల్దార్, రెవెన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# భూభారతితో భూసమస్యలకు పరిష్కారం

**-మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పొట్రు**




భూభారతి అవగాహన సదస్సులో మాట్లాడుతున్నమేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పొట్రు

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:**
భూభారతి చట్టంతో భూముల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పొట్రు అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఎదులాబాద్‌లోని డిఎస్ఆర్ గార్డెన్‌లో శుక్రవారం జరిగిన భూభారతి చట్టం అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. భూభారతితో రైతుల, భూస్వాముల భూసమస్యలు తీర్చే అధికారం ఈచట్టంతో ఇవ్వడం జరిగిందని, తద్వారా సమస్యలకు రెవెన్యూ అధికారులు శాశ్వత పరిష్కారం కల్పిస్తారని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో తహసీల్దార్లు రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేయడం జరుగుతుందని, సదస్సుల్లో వ్యక్తిగత భూసమస్యలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ధరణిలో రెవెన్యూశాఖకు ఎలాంటి అధికారాలు కల్పించకపోవడంతో ఇప్పటివరకు ఆసమస్యలన్నీ అధిక సంఖ్యలో అలాగే పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. భూభారతిద్వారా ఆసమస్యలకు పరిష్కారం దొరుకుతుందని, ఈభూభారతి చట్టం ద్వారా పాసుబుక్కులు రానివారికి కొత్త పాసు పుస్తకాలు ఇవ్వడం, పాసుబుక్కులలో తప్పులను సవరించడం జరుగుతుందని తెలిపారు. రైతులు కోరుకుంటే లైసెన్స్‌డ్ సర్వేయర్ల ద్వారా సర్వే చేయించి భౌతిక సరిహద్దుతో చేయించిన భూమి మ్యాపులను ప్రభుత్వ సర్వేయర్లు మళ్లీ వాలిడేట్ చేసినతర్వాత రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లలో మ్యాపులు వస్తాయని తెలిపారు. భూభారతి చట్టంలో ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న సంవత్సరంలో జరిగిన మార్పులుచేర్పులను ఆన్‌లైన్‌లో ప్రింట్ తీసి ప్రతి గ్రామపంచాయతీ నోటీసు బోర్డులో ప్రదర్శిస్తారని భూ రికార్డుల వివరాలు తప్పక తెలుస్తాయని కలెక్టర్ తెలిపారు. అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి మాట్లాడుతూ భూభారతి చట్టం ద్వారా రెవెన్యూ అధికారులపై బాధ్యత మరింత పెరిగిందన్నారు. ప్రభుత్వం అనేక కొత్త అంశాలను పొందుపరుస్తూ నూతన ఆర్ఓఆర్ చట్టాన్ని తెచ్చిందని, ధరణి స్థానంలో కొత్తగా భూభారతి వ్యవస్థ అమలుచేస్తున్నట్లు తెలిపారు. ఈసదస్సులో కీసర ఆర్‌డిఓ వెంకటఉపేందర్‌రెడ్డి, మల్కాజ్‌గిరి ఏసిపి చక్రపాణి, మేడ్చల్ జడ్పి మాజీ చైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి, ఘట్‌కేసర్ మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ముల్లి పావనియాదవ్, ఘట్‌కేసర్ తహసీల్దార్ డిఎస్.రజిని, నాయబ్ తహసీల్దార్ టి.రాజేందర్, ఘట్‌కేసర్ రైతు సేవాసహకార సంఘం చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి, వైస్ చైర్మన్ బద్దం అనంతరెడ్డి, డైరక్టర్లు రేసు లక్ష్మారెడ్డి, చందుపట్ల ధర్మారెడ్డి, గోపు బాల్‌రాజ్ యాదవ్, జడిగె రమేష్, కొమిరెడ్డి ఉదయ్‌కుమార్ రెడ్డి, గ్యార వెంకటేశ్, మాజీ ఎంపిటిసి కందుల కుమార్, మాజీ సర్పంచ్ మెడబోయిన వెంకటేశ్, మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్, మున్సిపల్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలు యాదవ్, పిసిసి మాజీ కార్యదర్శి కట్టా జనార్ధన్ రెడ్డి, మున్సిపల్ బిజెపి అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ కడుపోల్ల మల్లేశ్, మాజీ సొసైటీ డైరక్టర్లు బొక్క ప్రభాకర్‌రెడ్డి, జవాజి సత్తయ్య, గాయరు విశ్వనాథం, రెవెన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో నీటి ఎద్దడి నివారణకు చర్యలు

**-జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్**




సమీక్షాసమావేశంలో మాట్లాడుతున్న జిల్లాకలెక్టర్ ప్రతీక్‌జైన్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:**
గ్రామాల్లో నీటి ఎద్దడి తలెత్తకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని జిల్లాలో నీటి సమస్య తలెత్తకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లాకలెక్టర్ సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో నీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేక కార్యాచరణతో ప్రణాళికాబద్ధంగా సమస్యల ు అధిగమించాలన్నారు. నీటిసరఫరాకు సంబంధించి పైపుల మరమ్మతుల ప నులు, బోర్ల నుండి నీటిని సరఫరా చేసేందుకు వీలుగా బోరుమోటార్ల కొ నుగోలు తదితర ప నులు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. బోర్ల వద్ద ఇంకుడు గుంతల నిర్మాణాలకు కూడా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో నీటిసరఫరా విషయంలో ప్రజలకు ఎలాం టి ఇబ్బందులు కలగకుండా అవసరమైన స్థానిక వనరుల ు కూడా ఉపయోగించుకోవాలని, దీనికి సంబంధించి కావలసిన నిధుల ు మంజూరు చేస్తానని కలెక్టర్ తెలిపారు. బోర్ల ద్వారా నీటినిల్వనిమిత్తం నిరుపయోగంగా ఉన్న పాత ఓహెచ్ఎస్ఆర్ ల ు కూడా సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమీక్షాసమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్, జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, సిపిఓ వెంకటేశ్వర్లు, మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు రవి, చల్మారెడ్డి, డిఇలు పాల్గొన్నారు.

## భారత్ సమ్మిట్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే

**షాద్‌నగర్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:**
హైదరాబాద్‌లోని హెచ్‌సీసీలో జరుగుతున్న భారత్ సమ్మిట్‌లో షాద్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు. రెండురోజులపాటు జరగనున్న ఈసదస్సులో వందకుపైగా దేశాలనుంచి ప్రతినిధులు హాజరుకానున్నారు. దాదాపు 450మంది ప్రతినిధులు ఈసమ్మిట్‌కు హాజరుకానున్నారు. రాష్ట్రాన్ని పెట్టుబడులు, ఆర్థికవృద్ధి, మేథో నాయకత్వంలో అగ్రగామిగా నిలిపేందుకు ఈసదస్సు కీలకం కానున్నది. రాష్ట్రంలో దేశవిదేశీ పెట్టుబడులను పెంచడం, రాష్ట్రాన్ని పారిశ్రామికకేంద్రంగా అభివృద్ధి చేయడం, సాంకేతిక ఆవిష్కరణలు, ఉపాధి అవకాశాలను సృష్టించేందుకు దీర్ఘకాలిక ప్రణాళికలను రూపొందించడం లాంటివి సదస్సులో భాగంగా ఉన్నాయి. ఈసదస్సులో భాగంగా రాష్ట్రంలోని వనరులు, అమలుచేస్తున్న సంక్షేమకార్యక్రమాలను వివరించేందుకు ప్రత్యేకస్లాట్ కేటాయించారు. ఈసదస్సులో తెలంగాణ



భారత్ సమ్మిట్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే శంకర్

కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్, మంత్రులు, ఎమ్మెల్యే తదితరులు పాల్గొన్నారు.

## డోజర్ బ్లేడ్ పడి గాయపడిన వ్యక్తి మృతి

**పరిగి/పూడూర్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:**
వికారాబాద్ జిల్లా, పూడూరు మండలం, మిర్జాపూర్ గ్రామం పరిధిలోని మైనింగ్‌ప్రదేశం సమీపంలో ప్రమాదం చోటుచేసుకుంది. గురువారం మధ్యాహ్నం సమయంలో లేటరైట్ తవ్వకాల పనుల కోసం ఎమ్మెస్ రుద్ర మైన్స్, మహారాష్ట్రలోని కొల్హాపూర్ నుండి రిప్పర్‌డోజర్‌ను ట్రైలర్‌ద్వారా తరలించారు.. దాన్ని దించే సమయంలో, ఆపరేటర్‌కు మార్గనిర్దేశం చేస్తున్న అటెండర్‌పై డోజర్ బ్లేడ్ పడి వ్యక్తి తీవ్రంగాగాయపడ్డాడు. గాయపడిన వ్యక్తి అజయ్ మోతిలాల్‌జాదవ్ తండ్రి మోతీలాల్‌జాదవ్, జల్లెడ తండా, బసవన్న బెగవాడి గ్రామం, విజపురి జిల్లా కర్ణాటక రాష్ట్రానికి చెందినవారని, సమీపంలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మరణించారని, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## మహిళ దారుణ హత్య

**ధారూరు, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:**
మహిళ దారుణహత్యకు గురైన సంఘటన ధారూర్‌మండలంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. దోమ మండలం రాకొండ గ్రామానికి చెందిన వెంకటమ్మ(40)పరిగిలో కూలీపని చేసుకుని జీవనం కొనసాగిస్తుండేది. ఈమెకు ఇద్దరు కూతుర్లు, ఒక కొడుకు ఉన్నారు. భర్త 5సంవత్సరాలక్రితం మరణించాడు. అయితే ధారూర్‌మండలం రాజాపూర్ గ్రామానికి చెందిన బాబయ్యతో ఆమెకు పరిచయం ఏర్పడింది. నెలరోజుల నుంచి ఆమె రాజాపూర్‌గ్రామంలో బాబయ్యతో సహజీవనం కొనసాగిస్తుండేది. ఇదిలా ఉండగా గురువారం రాత్రి బాబయ్య వెంకటమ్మ ను హత్య చేసి ప్లాస్టిక్ సంచులలో వేసి నిప్పంటించాడు. గమనించిన గ్రామస్థులు వెళ్లి అడగగా అక్కడినుంచి పరారయ్యాడు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో సంఘటన స్థలానికి సిఐ రఘురాం, ఎస్ఐ అనిత చేరుకున్నారు. క్లూస్‌టీం సహాయంతో ఆధారాల ు సేకరించారు. అనంతరం కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని పోస్టుమార్టంనిమిత్తం వికారాబాద్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం బాబయ్య పరారీలో ఉన్నాడని, మృతురాలు కొడుకు బండి నవీన్ ఫిర్యాదుమేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు. మూడు బృందాలుగా ఏర్పడి బాబయ్య కోసం గాలిస్తున్నామని సిఐ చెప్పారు.

## అన్నోజిగూడలో ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య

**ఘట్‌కేసర్ రూరల్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:**
ఇంటర్ విద్యార్థి ఒకరు విషంసేవించి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన పోచారం మున్సిపల్ అన్నోజిగూడలో చోటుచేసుకుంది. సంఘటన వివరాలు స్థానిక పోలీసుల కథనంప్రకారం ఇలా ఉన్నాయి. జగిత్యాల జిల్లాకేంద్రంలోని హనుమాన్‌వాడకు చెందిన భూసీ వెంకటేశ్ కుమారుడు జశ్వంత్ (17) అన్నోజిగూడలో ఇంటర్ చదివాడు. ఇటీవల వెలువడిన ఫలితాల్లో సెకండియర్‌లో మూడు సబ్జెక్టులు ఫెయిల్ కావడంతో తీవ్ర మనస్తాపానికి గురైన జశ్వంత్ ఈ నెల 24వ తేదీన కళాశాల హాస్టల్‌లోనే గుర్తు తెలియని విషం సేవించి అపస్మారక స్థితికి చేరుకోగా కళాశాల యాజమాన్యం చికిత్స నిమిత్తం సికింద్రాబాదులోని యశోద ఆస్పత్రికి తరలించగా శుక్రవారం మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. పరీక్షలో ఫెయిల్‌కావడంతో మనస్తాపం చెందిన విద్యార్థి విషంసేవించి ఆత్మహత్యకుపాల్పడినట్లు పోలీసులు తెలిపారు.

## వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**చౌడపూర్ ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** రైలులు సమస్యలు పరిష్కరించేందుకు, రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అశోక్ కుమార్ అన్నారు. శుక్రవారం రోజున మండల పరిధిలోని చౌడాపూర్, మరికల్, మల్కాపూర్, కొత్తపల్లి గ్రామాలలో పరిగి ఎంఎల్ఏ రామ్మోహన్ రెడ్డి ఆదేశాలతో , పిఎసఎస్ చైర్మన్ కనకం మొగులయ్య ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.. రైతులకు మద్దతు ధర ఇచ్చేందుకు, ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాలు ఎంతో ఉపయోగపడుతాయని మొగులయ్య అన్నారు. వరి కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వసతులు కల్పించాలని సిబ్బందికి సూచించారు.. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే వరి ధాన్యాన్ని అమ్ముకోవాలని రైతులకు తెలిపారు..ప్రభుత్వం సన్నరకం వడ్ల పైన క్వింటాల్ కి రూ.2320 తో పాటు, అదనంగా క్వింటాల్ కి 500 ల రూపాయల బోనస్ కూడా చెలిస్తుందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అశోక్ కుమార్,పిఏసిఎస్ వైస్ చైర్మన్ నాగరాజు, మండల ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సలీమ్, మాజీ సర్పంచ్ శేఖర్, నరసింహా రెడ్డి , సత్య కుమార్, రాజేందర్ రెడ్డి, వెంకటయ్య మన్యం, శ్రీను, రఘు, బాలరాజ్., నాయకులు రైతులు పాల్గొన్నారు.

## పరిగి బస్టాండ్లో పోలీసుల తనిఖీలు



బస్టాండ్లో తనిఖీలు చేస్తున్న పోలీసులు

**పరిగి ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం పరిగి బస్టాండ్లో పోలీసులు తనిఖీ చేశారు.జిల్లా ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని, జిల్లా బి.డి.టీమ్, డాగ్ స్క్వాడ్ బృందాలు పరిగి పట్టణాలలో విస్తృత తనిఖీలు చేపట్టాయి. ప్రజలు అధికంగా ఉండే రద్దీ ప్రాంతాల్లో పరిగి బస్ స్టాండ్లో ప్రత్యేకంగా దృష్టి పెట్టి, అవాంఛనీయ వస్తువులు, అనుమానాస్పద పదార్థాలు, నార్కోటిక్స్ (మాదకద్రవ్యాలు) వంటి వాటిని గుర్తించేందుకు తనిఖీలను ముమ్మరం చేశారు.. జిల్లా ప్రజల భద్రతే పోలీసుల ప్రథమ కర్తవ్యమని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరోధించేందుకు, పోలీసు శాఖ నిరంతరం అప్రమత్తంగా ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఎస్పీ నారాయణరెడ్డి ఆదేశాలతో, అనుమానాస్పద వస్తువులు నార్కోటిక్స్ రవాణాను అరికట్టేందుకు, పోలీసు బృందాలు ప్రత్యేక తనిఖీలను చేపట్టారు. ఏవైనా అనుమానాస్పద వస్తువులు లేదా వ్యక్తులు కనిపిస్తే, తక్షణమే స్థానిక పోలీసులకు లేదా డయల్ 100కు సమాచారం అందించాలని, ప్రజల సహకారంతోనే నేరరహిత సమాజాన్ని నిర్మించగలమన్నారు.

## విశ్వనాథుల పుష్పగిరి రాసిన కవిత్వ 'రేవనాలు' ఆవిష్కరణ

**సైఫాబాద్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త:** విశ్వనాథుల పుష్పగిరి రాసిన కవిత్వ 'రేవనాలు' పుస్తకాన్ని ప్రముఖ కవి, విమర్శకుడు డా.అంబటి సురేంద్రరాజు శుక్రవారం ఉదయం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు నీల వెంకన్న అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న సహజ కవి, ఫార్మా సిటి బాధితుడు రైతు నారాయణ, సురేంద్ర రాజు, రాచకొండ రమేష్, నరేష్‌కుమార్ సూఫీ, ఇంద్రపాల శ్రీనివాస్, మోహన్ బైరాగి, పుస్తక రచయిత విశ్వనాథుల పుష్పగిరి తదితరులు మాట్లాడారు. తాము ఏవైతే బాధలు అనుభవిస్తున్నామో అవే అంశాలను సరిగ్గా కవిత్వీకరించడం గొప్ప విషయమన్నారు. తమ పక్షాన ప్రభుత్వపై తిరుగుబాటు కవిత్వం రాసిన పుష్పగిరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ నాయుడు, తంగెళ్లపలి కనకాచారి, రాజబాపు, జంపాల ప్రవీణ్ పాల్గొన్నారు.

## వరంగల్ సభకు తెలంగాణ ప్రజలు వెళ్ళవద్దు

### - ఉద్యమకారుల జెఎసి సూచన

**సైఫాబాద్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రజల ఆకాంక్షలను, అమరుల అశయాలను తుంగలో తోకి లక్షల కోట్లు దిగమించిన సిఎం కెసిఆర్ ఆధ్వర్యంలో ఈ నెల 27న వరంగల్‌లో జరిగే బహిరంగ సభకు తెలంగాణ ప్రజలు ఎవరు వెళ్లరాదని తెలంగాణ ఉద్యమ కారులు జెఎసి చైర్మన్ సుల్తాన్ యాదగిరి, సెక్రటరీ జనరల్ తుమ్మల ప్రపుల్‌రాంరెడ్డి సూచించారు. ఈ మేరకు శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు ప్లకార్డులు విడుదల చేసి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా కెసిఆర్ విఫలం చెందారని, అందువల్లనే ప్రజలు గత ఎన్నికల్లో తగిన బుద్ది చెప్పారని తెలిపారు. తెలంగాణ ఉద్యమ కారులపై ఉద్యమంలో పెట్టిన కేసుల గురించి ఆయన నోరుమెదపలేదని, బలిదానాలు చేసిన కుటుంబాలను పరామర్శించలేదని, అలాంటప్పుడు సభకు ఎందుకు వెళ్ళాలని వారు ప్రశ్నించారు. ప్రభుత్వంలో ఉన్నప్పుడు కెసిఆర్ కుటుంబం లక్షల కోట్లు, పదివేల ఎకరాల భూమిని దోచుకున్నదని, రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచారని వారు ఆరోపించారు. ఆయన ఆస్తులపై సిబిఐచే న్యాయ విచారణ జరిపించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఆచార్య రామకృష్ణారెడ్డి నిర్యాణం పట్ల తెలుగు విశ్వవిద్యాలయం సంతాపం

**నాంపల్లి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** పద్మశ్రీ ఆచార్య బండి రామకృష్ణారెడ్డి గొప్ప భాషా శాస్త్ర నిపుణుడుగా దేశంలో ప్రసిద్ధులని, గిరిజన భాషల మీద అపారమైన పరిశ్రమ చేసిన శాస్త్ర పరిశోధకుడని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య వెలుదండ నిత్యానందరావు ఆయన నిర్యాణంపట్ల ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఎడింబర్గ్‌లో పిహెచ్‌డి చేసి 1977లో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో అధ్యాపకుడుగా చేరిన రామకృష్ణారెడ్డి ఉస్మానియా భాషాశాస్త్రకు దేశవ్యాప్తంగా కీర్తిప్రతిష్టలు తీసుకొచ్చారి, తర్వాత తెలుగు విశ్వవిద్యాలయంలో భాషాభివృద్ధి శాఖలో ఆచార్యులుగా, శాఖ అధ్యక్షుడుగా, నిర్వహణ మండలి సభ్యుడుగా, రిజిస్ట్రార్‌గా పనిచేసి తెలుగు విశ్వవిద్యాలయం అభివృద్ధికి చేసిన సేవలు మరువలేనివని గుర్తుచేశారు. ద్రావిడ భాషలపట్ల ముఖ్యంగా గిరిజన భాషలపట్ల ఆయన చేసిన సేవలకు భారత ప్రభుత్వం పద్మశ్రీ బిరుదుతో సత్కరించడం ఆయన భాషాశాస్త్రానికి చేసిన అనితర కృషికి నిదర్శనమని నిత్యానందరావు అన్నారు. అంతటి ఆచార్య బండి రామకృష్ణారెడ్డి నిర్యాణానికి యావత్ తెలుగు విశ్వవిద్యాలయం సంతాపాన్ని తెలియజేస్తున్నదని పేర్కొన్నారు.



కొవ్వొత్తుల నిరసన తెలుపుతున్న వడ్డేపల్లి రాజేశ్వరరావు



మౌనం పాటిస్తున్న ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, బిఆర్ఎస్ శ్రేణులు



క్యాండీల్ వెలిగించి నివాళులు అర్పిస్తున్న స్కంద హిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు



ఉగ్రదాడిలో మృతి చెందిన పర్యాటకులకు నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన వారికి సంతాపం తెలుపుతున్న ప్రముఖులు

## ఉగ్రవాదుల దాడులను ఖండిస్తూ మృతులకు నివాళి

**కెపిహెచ్‌బి రోడ్ వన్‌లో...**

**కెపిహెచ్బి కాలనీ, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** పహల్గమ్ పర్యాటకులపై జరిగిన దాడికి నిరసనగా చత్రపతి ధర్మరక్షణ సేన కర్ర వేణుగోపాల ఆధ్వర్యంలో కెపిహెచ్బి రోడ్ నెంబర్ వన్ గాంధీ విగ్రహం నుంచి రెమిడీ హాస్పిటల్ వరకు కొవ్వొత్తుల నిరసన ర్యాలీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని, కాల్పులు జరిపిన ముష్కరుల దిష్టిబొమ్మను దహనం చేసి, కొవ్వొత్తులు వెలిగించి ఉగ్రవాదుల దాడులలో మృతి చెందిన పర్యాటకులకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి బిజెపి అసెంబ్లీ ఇంచార్జ్ మాధవరం కాంతారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి యంజల పద్మయ్య, అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, బిజెపి నాయకులు, కార్యకర్తలు, యువకులు, కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

**జగద్గిరిగుట్ట డివిజన్‌లో..**

**జగద్గిరిగుట్ట, ఏప్రిల్ 25, ప్రభాతవార్త :** 126 జగద్గిరిగుట్ట డివిజన్ మగ్దూం నగర్ లోని సాయిబాబా కళ్యాణ మండపంలో నిర్వహించిన "ఛలో వరంగల్" బిఆర్ఎస్ పార్టీ రజతోత్స వాల వేడుకల సమీక్ష సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పహల్గావ్ ఉగ్రదాడిలో మృతిచెందిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ రెండు నిమిషాలు మౌనం పాటిస్తూ నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వం అనే విధంగా అన్ని మతాల వారు సంతోషంగా జీవిస్తున్న భారతదేశంలో మతవిద్వేషాలను రెచ్చగొట్టేలా ఉగ్రదాడికి పాల్పడిన వారు, వారి వెనుక ఉన్నది ఎంతటి వారైనా కేంద్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని అన్నారు.

**శ్రీనివాస్‌నగర్ స్కంద హిల్స్‌లో...**

**సికింద్రాబాద్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త:** పర్యాటక స్వర్గధామం జమ్మూకశ్మీర్ పహెల్గాంలో ఉగ్రవాదులు మంగళవారం సృష్టించిన నమేధంలో ప్రాణాలు కోల్పోయిన అమాయక టూరిస్టుల ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ శ్రీనివాస్‌నగర్ స్కంద హిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకుడు ఎంఎన్ రావు ఆధ్వర్యంలోసభ్యులు క్యాండిల్ వెలిగించి అశ్రు నివాళి అర్పించారు. కాలనీకి చెందిన వారు కుటుంబ సభ్యులతో పాటు హాజరై వారి సానుభూతిని తెలిపారు. వారివారి కుటుంబాలకు ప్రభుత్వాలు అండగా ఉండాలని కోరారు. అమాయక టూరిస్టుల ప్రాణాలను బలిగొన్న ఉగ్రవాదులకు కేంద్ర ప్రభుత్వం తగిన బుద్ధి చెప్పాలని కోరారు.

**ముషీరాబాద్ పరిధిలో...**

**ముషీరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** జమ్మూ కాశ్మీర్‌లో పర్యాటకులపై దాడిచేసి, 26మంది అమాయకుల మృతి కారణమైన ఉగ్రవాదులను ఎన్‌కౌంటర్ చేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దూసరి శ్రీనివాస్‌గౌడ్ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఆయన బీఆర్ఎస్ కార్యకర్తలతో కలసి ఉగ్రదాడిలో మృతిచెందిన పర్యాటకులకు నివాళులర్పించారు. అమాయకులపై దాడిచేయటం హేయమైన చర్యగా ఆయన అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో లింగం గౌడ్, నర్సింగ్‌యాదవ్, మల్లేష్‌గౌడ్, శివరామకృష్ణ, లక్ష్మణ్ గౌడ్, మహేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**నాడిక్కడ రఘువరన్ టవర్స్‌లో**

**సైఫాబాద్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త:** కశ్మీర్‌లో ఉగ్రవాదులు చేసిన దాడి మతంపైన జరిగింది కాదని, మానవత్వంపై జరిగిన దాడిగా పలువురు ప్రముఖులు పేర్కొన్నారు. శుక్రవారం నాడిక్కడ రఘువరన్ టవర్స్‌లో ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ, మృతి చెందిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని కొవ్వొత్తులతో నివాళులు అర్పిస్తూ ప్రముఖులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సంఘ సంస్కర్త అమృత కుమార్‌జైన్, నవభారత నిర్మాణ సంస్థ అధ్యక్షుడు సురేపల్లి రవికుమార్, ఆనంద్‌శర్మ, నవీన్‌శర్మ, తరుణ్ మాట్లాడుతూ కశ్మీర్‌లో జరుగుతున్న అభివృద్దిని చూసి పాకిస్తాన్ ముష్కరులు అమాయకులైన పర్యాటకులపై పాశవికంగా దాడి చేసి హత్య చేయడాన్ని తీవ్రంగా ఖండించారు.

**వివేకానంద నగర్ కాలనీలో...**

**వివేకానందనగర్ కాలనీ, ఏప్రిల్ 25, ప్రభాతవార్త :** కాశ్మీర్‌లోని పహల్గములో పర్యాటకులపై జరిగిన దారుణమైన ఉగ్రవాద దాడిని ఖండిస్తూ శుక్రవారం వినాయక పార్క్ వివేకానంద నగర్ కాలనీ నుండి వివేకానంద విగ్రహం వివేకానంద నగర్ కాలనీ మెయిన్ రోడ్డు వరకు కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు స్థానిక నాయకులు ప్రజలతో కలిసి కొవ్వొత్తుల రాలిని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రోజాదేవి మాట్లాడుతూ పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి ప్రతి భారతీయుడి గుండెను చీల్చిన దారుణమని పేర్కొన్నారు. పహల్గామ్ ఘటనలో ప్రాణాలు కోల్పోయినవారికి కేవలం సానుభూతి చూపడం సరిపోదనీ, మనం జవాబు దారులుగా మారాలనీ పిలుపునిచ్చారు. మనమంతా ఏకతాటిపై నిలబడ్డప్పుడు, దేశ శత్రువులకు మన బలం అర్థం అవుతుందనీ మన కొవ్వొత్తులు కేవలం వెలుగులు కాదు అవి భయాన్ని దహించే అగ్ని కావాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కర్ రావు, రౌతు మోహన్ రావు, బి. కరుణాకర్ రావు, కె.వి. రావు, శ్రీధర్ రావు, జు వెంకటేశ్వరరావు, ఆంజనేయులు, మాధవరం రఘు, పల్లపు బాబు, కొండల్ రావు, తీగల కృష్ణారావు, అనిల్ కుమార్, మల్లేష్, నవీన్ చారి, జి అనిల్ కుమార్, విద్యాసాగర్, యశ్వంత్, మాధవి రెడ్డి, రాధా, లక్ష్మీకాంతమ్మ, శైలజ, అవనిక తదితరులు పాల్గొన్నారు



నివాళులు అర్పిస్తున్న కార్పొరేటర్ మాధవరం రోజా దేవి

## ఉగ్రవాదానికి వ్యతిరేకంగా జరిగే పోరాటంలో దేశానికి అండగా నిలుస్తాం

-బ్యాంకు ఎంప్లాయిస్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి బి.ఎస్.రాంబాబు

**హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త**

ఉగ్రవాదానికి వ్యతిరేకంగా జరిగే పోరాటంలో దేశానికి అండగా నిలుస్తామని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ బ్యాంకు ఎంప్లాయిస్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి బి.ఎస్. రాంబాబు తెలిపారు. పహల్గామ్‌లో జరిగిన క్రూరమైన ఉగ్రవాద దాడి బ్యాంకు ఉద్యోగులను తీవ్రంగా దిగ్భ్రాంతికి గురిచేసిందని, ఈ భయంకరమైన చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. పహల్గామ్‌లో అమాయక పౌరులపై ఉగ్రవాదుల దాడులను ఖండిస్తూ హైదరాబాద్, కోఠి, బ్యాంకు స్ట్రీట్‌లో శుక్రవారం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ బ్యాంకు ఎంప్లాయిస్ ఫెడరేషన్ నిరసన ప్రదర్శన నిర్వహించింది. వందలాదిమంది బ్యాంకు ఉద్యోగులు ప్లకార్డులు చేతబూని ఉగ్రవాదం నశించాలి, శాంతిని కాపాడాలి, ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని పెద్దఎత్తున నినాదాలు చేసి, కొవ్వత్తులు వెలిగించి బాధితులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బి.ఎస్.రాంబాబు మాట్లాడుతూ పహల్గామ్‌లో జరిగిన దారుణమైన ఉగ్రవాద దాడి బ్యాంకింగ్ వర్గాలకు తీవ్ర దుఃఖం,కోపాన్ని కలిగించిందని అన్నారు. ఈ దాడిని నాగరిక సమాజంపై ఒక మచ్చగా అభివర్ణిస్తూ, బాధ్యులను త్వరగా మరియు కఠినంగా శిక్షించాలని అయన కోరారు. ఈ ప్రదర్శనలో ఆంధ్రప్రదేశ్,తెలంగాణ బ్యాంకు ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షులు టి. రవీంద్రనాథ్, సంయుక్త కార్యదర్శి పి.వి. కృష్ణ రావు, ఉప ప్రధాన కార్యదర్శులు సమద్ ఖాన్, ఉదయ్ భాస్కర్, అజయ్ కుమార్, ఏఐబిఓఏ ప్రధాన కార్యదర్శి ఫణి కుమార్ పాల్గొన్నారు.




కోఠి, బ్యాంక్ స్ట్రీట్‌లో కొవ్వత్తులు వెలిగించి బాదితులకు నివాళులర్పిస్తున్న బ్యాంకు ఉద్యోగులు

## గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో తెలుగువారి శాస్త్రీయ కూచిపూడి నృత్యం

-వరల్డ్ రికార్డ్స్ ప్రశంసాపత్రాలతో ప్రవాహంలా విజయోత్సవసభ ప్రహసనం

**నాంపల్లి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :**

తెలుగువారి సొంతమైన శాస్త్రీయ కూచిపూడి నృత్యం ప్రాంతాన్ని, దేశాన్ని హద్దులుదాటి అంతర్జాతీయం పేరుప్రఖ్యాతులు సాధించి విరాజిల్లడమే కాకుండా ప్రపంచంలో ప్రతిష్టాత్మక గిన్నీస్ వరల్డ్ రికార్డ్స్‌లో చెరగని స్థానం సాధించుకొంది. ఇందుకు ప్రఖ్యాత జాతీయ సాంస్కృతిక సంస్థ భారత్ ఆర్ట్స్ అకాడమీ సాహసోపేతంగా ముందుకువచ్చి విజయం సాధించి తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని మరోసారి విశ్వవ్యాప్తం చేయడం విశేషం. భారత్ ఆర్ట్స్ అకాడమీ 24 డిసెంబరు 2023 సాయంత్రం హైదరాబాద్‌లోని సువిశాల బాలయోగి స్టేడియంలో ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన సుమారు 400 మంది కూచిపూడి నాట్యగురువులు తమ 4218 మంది కూచిపూడి శిష్య కళాకారులతో ఒకేసారి అంతా కలిసి ఏకధాటిగా 15 నిముషాల సేపు కూచిపూడి జనుత శబ్దం అంశాన్ని గిన్నీస్ వరల్డ్ రికార్డ్స్ ప్రతినిధులు, ఆ ప్రదర్శనకు ముఖ్యఅతిథులుగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, దనసరి అనసూయ సీతక్క తదితర విశిష్ట అతిథులు, అసంఖ్యాక ప్రేక్షకుల సమక్షంలో అత్యంత అద్భుతంగా కూచిపూడి నృత్యాన్ని ప్రదర్శించి కూచిపూడి నృత్యాన్ని ప్రదర్శింపజేసిన భారత్ ఆర్ట్స్ అకాడమీ పేరును గిన్నీస్ వరల్డ్ రికార్డ్స్‌లో నమోదుచేసినట్లు వేలాదిమంది సమక్షంలో ప్రకటించి సదరు పత్రాన్ని ముఖ్యఅతిథుల చేతులమీదుగా సంస్థ అధ్యక్ష కార్యదర్శులు లయన్ డా. కె.వి.రమణారావు, లయన్ లలితరావులకు అందజేసిన విషయం విదితమే. ఇటీవలే గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ సంస్థ నుండి సంబంధిత ఒరిజినల్స్ అందుకొని బొగ్గులకుంట తెలంగాణ సారస్వత పరిషత్తులోని డా. దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో లయన్ కె.వి.రమణారావు, లలితారావుల నిర్వహణలో ఆనాటి రికార్డ్స్ కార్యక్రమంలో పాల్గొన్న కూచిపూడి కళాకారులు, నాట్యగురువులతో అంగరంగవైభవంగా విజయోత్సవ సభ గొప్ప వేడుకగా నిర్వహించి ముఖ్యఅతిథులుగా విచ్చేసిన ప్రముఖులు కాల్వ సుజాత, కోలేటి దామోదర్‌గుప్తా, డా. పసుమర్తి శేషుబాబు, పసుమర్తి వెంకటేశ్వరశర్మ, జ్యోతిరెడ్డి, పసుమర్తి శ్రీనివాసశర్మ, చింతా శివ ఆదినారాయణ తదితరుల చేతులమీదుగా గురువులకు గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ జ్ఞాపికలు, కళాకారులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన కూచిపూడి కళాకారులు వివిధ అంశాలతో కూచిపూడి నృత్యప్రదర్శనలతో వీక్షకులకు కనువిందు కావించారు.




గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందుకుంటున్న కూచిపూడి నాట్యగురువులు, కళాకారులు

## బండ్లగూడ కార్పొరేషన్‌లో బిఆర్ఎస్‌ను తిరుగులేని శక్తిగా మారుస్తున్నాం

- కార్పొరేషన్ బిఆర్ఎస్ అధ్యక్షులు రావులకోళ్ల నాగరాజు

**నార్సింగి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :**

బండ్లగూడ జాగీర్‌లో బిఆర్ఎస్‌ను తిరుగులేని శక్తిగా మారుస్తున్నామని కార్పోరేషన్ బిఆర్ఎస్ అధ్యక్షులు రావులకోళ్ల నాగరాజు పేర్కొన్నారు. శుక్రవారం బండ్లగూడ కార్పోరేషన్ మహిళా అధ్యక్షురాలిగా జి.శాంతి నాయక్‌ను, అధికార ప్రతినిధిగా పి.మహేష్‌ను రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జి కార్తిక్‌రెడ్డి నియమించారు. ఈ సందర్భంగా వారికి నియామక పత్రంను అందజేసి, అభినందించారు. అనంతరం నాగరాజు మాట్లాడుతూ కార్పోరేషన్‌లో ఉన్న పాత, కొత్త నాయకులందరిని కలుపుకొని పార్టీని బలోపేతం చేస్తామన్నారు. పార్టీ ఆదేశించే ప్రతీ కార్యక్రమాన్ని బండ్లగూడలో విజయవంతం చేసేందుకు అంకిత భావంతో పని చేస్తామన్నారు. 14.ఏళ్ల ఉద్యమ పార్టీ, పదేళ్ల అధికార పార్టీగా సేవలందించిన బిఆర్ఎస్‌ను తెలంగాణ ప్రజల హృదయాలలో నుంచి ఎవరూ తొలగించలేరన్నారు. బిఆర్ఎస్ లేకుంటే తెలంగాణ వచ్చేదే కాదన్నారు. చావు నోట్లో తల పెట్టి తెలంగాణ ప్రకటనను తెచ్చిన కేసీఆర్‌ను తెలంగాణ ప్రజలు ఎన్నటికి మరువరన్నారు. ఏడాదిన్నర కాంగ్రెస్ పాలన లోనే మళ్లీ బిఆర్ఎస్ పాలన, కేసీఆర్ పాలన ఎప్పుడు వస్తుందా? అని రాష్ట్ర ప్రజలు ఆశగా ఎదిరి చూస్తున్నారన్నారు. వరంగల్ మహా సభకు వేల సంఖ్యలో తరలి వెళ్లి, విజయవంతం చేద్దామని, బండ్లగూడ కార్పోరేషన్ సత్తాను చాటుకుందామని నాగరాజు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అనంతరం శాంతి నాయక్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నాకు ఈ బాధ్యతను అప్పగించిన నాగరాజు, కార్తిక్‌రెడ్డిలకు జీవితాంతం ఋణపడి ఉంటానని తెలిపింది. మరింత సమయంను పార్టీకి కేటాయించి, పై నాయకులకు నాపై మరింత నమ్మకంను పెంచుకునేలా కష్టపడుతానని తెలిపారు.



బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ బిఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలిగా ఎంపికైన శాంతి నాయక్‌కు నియామక పత్రంను అందజేస్తున్న కార్తిక్‌రెడ్డి.

# ప్రగతి స్కూలా.. మజాకా..

-పార్క్ స్థలం దర్జాగా వాడకం..
-వాకింగ్ ట్రాక్‌గ్రేట్స్ ధ్వంసం..
-నిరుపయోగంగా స్విమ్మింగ్ పూల్...

**నిజాంపేట్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త**

ప్రగతి నగర్ నందు సర్వేనెంబర్ 178, 179 నందు దాదాపు రెండు ఎకరాల పైచిలుకు స్థలంలో పార్క్ ఉండేది. కానీ ప్రగతి సెంట్రల్ పాఠశాల వారు పార్కు స్థలాన్ని దశాబ్ద కాలంగా సొంత స్థలం లాగా ప్లే గ్రౌండ్, బస్సులు, టూ వీలర్స్ పార్కింగ్‌గా వాడకంపై గత 2021లో ఆకుల సతీష్ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేయగా అప్పటి కమిషనర్ పార్క్ స్థలానికి కాంపౌండ్ వాల్, వాకింగ్ ట్రాక్, గేటు పెట్టడం జరిగింది. కానీ గత సంవత్సర కాలంగా మళ్లీ ప్రగతి సెంట్రల్ స్కూల్‌కు చెందిన బస్సులు, టూ వీలర్స్ పార్క్ చేసుకోవడమే కాకుండా, గతంలో కమిషనర్ గోపి అభివృద్ధిలో భాగంగా గేటు, వాకింగ్ ట్రాక్ వేసి అభివృద్ధి చేసిన వాకింగ్ ట్రాక్ మొత్తం ధ్వంసం చేయడమే కాకుండా పార్కులో మొత్తం మట్టితో నింపారు. మళ్లీ అక్రమ పార్క్ నందు ప్రగతి సెంట్రల్ స్కూల్ వాహనాలు పార్క్ చేస్తున్నారు. మెయిన్ గేటు విరగొట్టడంపై చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రస్తుత నిజాంపేట కమిషనర్ తక్షణమే అక్రమంగా పార్కును వినియోగించుకుంటున్న ప్రగతి సెంట్రల్ స్కూల్ పై చర్యలు తీసుకొని, పార్కు అభివృద్ధి చేయాలనీ కోరారు. సిమ్మింగ్ పూల్‌ని వాడకంలోకి తేవాలని, పార్కులు అన్యాక్రాంతం కాకుండా కమిషనర్ కనీస చర్యలు తీసుకోవాలని ఆకుల సతీష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్ల స్వామి, అరుణ్ రావు, మధు, శివ కురుమూర్తి, రాజు, రవి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



దర్జాగా పార్క్ స్థలాన్ని వాడేస్తున్న ప్రగతి సెంట్రల్ స్కూల్

## మానవ వనరుల అధివృద్ధి చేస్తే అక్షరాస్యత పెంపు సాధ్యం : ప్రొఫెసర్ పురుషోత్తమ్

**చిక్కడపల్లి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త:**

మానవ వనరుల అధివృద్ధి విషయంలో సంచార పాఠశాలల ఏర్పాటు ద్వారా గ్రామాలలో అక్షరాస్యత పెంచవచ్చని తెలంగాణ ఉన్నత విద్యామండలి వైస్‌చైర్మన్ ప్రొఫెసర్ పురుషోత్తమ్ అన్నారు. ముఖ్యంగా వికసిత్ భారత్ పబ్లిక్,రైతులు , యువత ,మహిళలు అంశాలపైనే ఆధారపడి ఉంటుందని, వాతావరణ మార్పులు, సాంకేతిక పరిజ్ఞానం, వ్యవసాయ రంగం లో రావలసిన మార్పులు ఆర్థిక సహకారం వంటి అంశాలుంటాయన్నారు. మానవ వనరుల నాణ్యతను పెంచుకున్నట్లయితే పెరుగుతున్న జనాభా దేశానికి సమస్య కాదన్నారు. శుక్రవారం బాగ్‌లింగంపల్లి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విద్యాసంస్థలో జరుగుతున్న సెమినార్ ఉస్మానియా విశ్వవిద్యాలయం డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎకనామిక్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పి.నర్సయ్య, డిపార్ట్‌మెంట్ ఆఫ్ కమ్యునికేషన్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రాజారామ్ అధ్యక్షతన వికసిత్ భరత్ 2047 అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు జరిగింది. నేటికి కూడా ఎలక్ట్రానిక్, పెట్రోల్, బంగారం వంటి వాటిని దిగుమతి చేసుకుంటూనే ఉన్నామని, చైనా వంటి దేశాలకి వలస వెల్లడం వంటివి జరుగుతున్నాయన్నారు. సిటీ కాలేజ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ. వికసిత్ భరత్ 2047 సాధించడానికి విద్యకు ప్రాధాన్యత, మహిళా సాధికారత , ఇండస్ట్రీ అకాడమీ , ఉన్నత విద్యలో నైపుణ్యాలు ప్రాధాన్యం వంటి అంశాల్లో విస్తృతమైనవన్నారు. ప్రొఫెసర్ శ్రీనివాస్, అంబేద్కర్ విద్యా సంస్థల జాయింట్ సెక్రటరీ శ్రీ పి.వి.రమణకుమార్, డైరెక్టర్ ప్రొఫెసర్ వై విష్ణు ప్రియ, , కళాశాల ప్రిన్సిపాల్ శేఖర్ మట్ట , కన్వీనర్ డా. వెంకటరమణ , అధ్యాపకులు డా. మధుకర్ , నవ్య, డా శ్రీధర్ , శెనిక్ , ఇతర కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొని జాతీయ గీతంతో దిగ్విజయం గా ముగించారు.




రాష్ట్ర ఉన్నత విద్యామండలి వైస్‌చైర్మన్ ప్రొఫెసర్ పురుషోత్తమ్‌ను సత్కరించిన దృశ్యం

## శివరాంపల్లిలో ఉగ్రదాడికి వ్యతిరేకంగా క్యాండిల్ ర్యాలీ



**అత్తాపూర్ ఏప్రిల్25,ప్రభాతవార్త :**

పహల్గామ్ ఉగ్రదాడికి వ్యతిరేకంగా రాజేంద్రనగర్ పరిధిలోని శివరాంపల్లి గ్రామంలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు.పిల్లర్ నెంబర్ 194 నుండి ప్రజా భవన్ వరకు పెద్ద ఎత్తున్న నల్ల బ్యాచులు ధరించి క్యాండిల్ ర్యాలీ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా శివ ముదిరాజ్ మాట్లాడుతూ... దేశ భద్రతను ఛిన్నాభిన్నం చేయాలని ఉగ్రవాదులు చేపట్టిన ఈ దుశ్చర్యను తీవ్రంగా ఖండిస్తున్నాం అని అన్నారు.అమరులైన 28 మంది కుటుంబాల పట్ల మేము ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాం.అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి నిరసన చేశారుఅని వ్యాఖ్యానించారు. దేశ భద్రతా వ్యవస్థను బలోపేతం చేయడమే కాకుండా అమాయకుల ప్రాణాలు పోనివ్వకుండా గట్టి నిఘా ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో శివరాం పల్లి గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## మహాకవి డా. నందూరి రామకృష్ణమాచార్య 105వ జయంతి



మహాకవి డా. నందూరి రామకృష్ణమాచార్య 105వ జయంతి గోడపత్రికను ఆవిష్కరించిన దృశ్యం

**చిక్కడపల్లి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త:** నవ్య సాహితీ సమితి మరియు డా.నందూరి రామకృష్ణమాచార్య సాహిత్య పీఠం సంయుక్త ఆధ్వర్యంలో అధికారభాషా సంఘం పూర్వాధ్యక్షులు, "మహాకవి"డా. నందూరి రామకృష్ణమాచార్య 105వ జయంతి సభను ఘనంగా నిర్వహించబోతున్నటుల్ల నిర్వాహక సంస్థల ప్రతినిధులు డా. ఆచార్య ఫణీంద్ర, మంకాల లక్ష్మీ మానస తెలియజేసారు. నగరంలోని శ్రీ కృష్ణదేవరాయ తెలుగు భాషా నిలయంలో 29న నిర్వహించతలపెట్టిన కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను చిక్కడపల్లిలోని సంస్థ కార్యాలయంలో డాక్టర్ నందూరి రామకృష్ణమాచార్య సాహిత్య పీఠం అధ్యక్షులు కె. సాగర్ రావు, సాహిత్యపీఠం సభ్యులతో కలిసి ఆవిష్కరించారు.ఈ జయంతి సందర్భంగా జరిగేసభలో డా.నందూరి రామకృష్ణమాచార్య స్మారక పురస్కారాన్ని ప్రముఖ కవయిత్రి డా. పులిగడ్డ విజయలక్ష్మి కి అందజేస్తున్నామని శ్రీ కళ్ళేపు సాగర రావు ప్రకటించారు. ఈ సభలో రాష్ట్ర ఖజానా మరియు లెక్కల శాఖ ఉప సంచాలకురాలు శ్రీమతి జి.వసుంధర, దూరదర్శన్ పూర్వ అదనపు డైరెక్టర్ జనరల్ రేవూరి అనంత పద్మనాభ రావు, తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య టి.గౌరీశంకర్ గార్లు అతిథులుగా పాల్గొంటారు.నందూరి రామకృష్ణమాచార్య సాహిత్య పీఠం సభ్యులు, నందూరి వారి పుత్రులు ఆత్మకూరి గాంధీ , నందూరి గోవిందరాజు, నవ్య సాహితీ సమితి సమన్వయకర్త వేమరాజు విజయ కుమార్ లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జైబాపు...జైభీమ్...జై సంహిదాన్



జైభీమ్..జై సంహిదాన్‌లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు,

**కోట్‌పల్లి, ఏప్రిల్ 25, ప్రభాతవార్త;** కోట్‌పల్లి మండల పరిధిలోని కరీంపూర్, బీరోల్‌గ్రామాలల్లో శుక్రవారంనాడు తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ కోట్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమావత్ నర్సింగ్‌నాయక్ అధ్వర్యంలో జైబాబు..జైభీమ్..జైసంహిదాన్‌నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర మైనార్టీ జనరల్ సెక్రటరీ వాహిద్‌మియా, ప్రధాన కార్యదర్శి పి, నర్సింహరెడ్డి, వికారాబాద్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు అయూబ్ అన్సారీ, కాంగ్రెస్‌పార్టీనాయకులు, శ్రీనివాస్‌గౌడ్, అనంతరాములుగౌడ్, వెంకట్ రాంరెడ్డి, శ్రీనివాస్‌ముదిరాజ్, మోత్కుపల్లిగ్రామకమిటీఅధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, దుర్గంచెర్వు పాండు, బీరోల్ మాజీ ఉపసర్పంచు రాజు, ఖాజా, బేగరి నర్సిములు, పాల్గొన్నారు,

## మొగిలిగిద్దలో ముస్లిం మైనార్టీల ర్యాలీ




మొగిలిగిద్దలో ర్యాలీ నిర్వహిస్తున్న ముస్లింలు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, ఏప్రిల్ 25 :** హిందుస్థాన్ జిందాబాద్.. పాకిస్థాన్ ముర్దాబాద్ అంటూ మొగిలిగిద్ద గ్రామంలో ముస్లిం మైనార్టీలు ర్యాలీ నిర్వహించారు. పాకిస్తాన్ ఉగ్రవాదుల చేష్టలపై కదం తొక్కారు. భారతదేశాన్ని ఎవరు తమ నుండి వేరు చేయలేరని ప్రధానమంత్రి మోదీ పాకిస్తాన్ ఉగ్రవాదులపై ఉక్కుపాదం మోపాలంటూ శుక్రవారం నమాజ్ ప్రార్థనల అనంతరం పెద్దఎత్తున కదలివచ్చారు. నరేంద్రమోదీ తీసుకునే ప్రతి నిర్ణయంలో ముస్లిం ప్రజల భాగస్వామ్యం ఉంటుందని, ఎలాంటి సందేహాలు అవసరం లేదని, తామందరం భారతమాత బిడ్డలం అంటూ స్పష్టం చేశారు. రాజకీయ నాయకులు పార్టీల స్వార్థం వీడి దేశ భద్రతకు, దేశ ఔనత్యానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమయం వస్తే ముందుగా నిలబడేది ముస్లిం పౌరులేనని, పాకిస్తాన్ అడ్డగోలు చేష్టలను చూస్తూ ఊరుకోబోమని అన్నారు. దేశంలో టెర్రరిజం అనే భూతాన్ని పారద్రోలాలని పిలుపునిచ్చారు.

## మలేరియా వ్యాధి నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి




మలేరియా వ్యాధి పై అవగాహన కల్పిస్తున్న డాకర్లు

**కేశంపేట ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా పిహెచ్సి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి మలేరియా వ్యాధి నివారణ పై ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది తో గురువారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించిన డాక్టర్ నికిత. ఈసందర్భంగాఆమె మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు ప్రజలు మలేరియా వ్యాధిసోకకుండాతీసుకోవలసిన జాగ్రత్తలపై అందరికీ అవగాహన ఉండాలని మలేరియావ్యాధివల్ల ప్రజలకుజరిగే నష్టాన్ని వివరించారు. మలేరియా వ్యాధిరాకుండా పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మురికి కాలువలు, నీటి నిల్వలు ఎక్కడ కూడా ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఇందుకు ఆరోగ్యశాఖ సిబ్బంది అన్నికాల కార్యక్రమాలను అమలు చేస్తుందనిఆమెఅన్నారు. ఇందుకు సహకరించిన ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. మెడికల్ ఆఫీసర్ తో పాటు, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది, ఆశా వర్కర్లు ప్రజలు పాల్గొన్నారు.

## రైతులకు అవగాహన సదస్సు

### -ఆయిల్ పంప్ వైస్ ప్రెసిడెంట్ రామ్మోహన్



**కేశంపేట ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** కేశంపేట మండల పరిధిలోని పామాయిల్ సాగు చేసే రైతులు తక్కువ ఖర్చుతో అధిక దిగుబడిని పొందేందుకు రైతులకు తగు సలహాలు సూచనలు ఇచ్చేందుకు గురువారం మండల పరిధిలోని అల్వాల రైతు వేదికలో ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేశామని ఆర్టికల్చర్ అధికారిని బిందు తెలిపారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయిల్ ఫామ్ వైస్ ప్రెసిడెంట్ రామ్మోహన్ రావు హాజరై రైతులకు పంట సాగులో అధిక లాభాలు వచ్చే విధానాలపై పలు రకాల సూచనలు, సలహాలు చేశారని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పామాయిల్ తోటలు సాగు చేస్తున్న రైతులు కలుపు నియంత్రణ మరియు మంచూరియా ద్వారా మొక్కలకు పెట్టిగేషన్ ఇచ్చే విధానాన్ని రైతులకు వివరించారు, ఇలా చేయడం ద్వారా కూలీల అవసరం తగ్గుతుందని చీడ పురుగుల బెడద తక్కువగా ఉంటుందని ఇలా చేయడం ద్వారా రైతులకు తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి వస్తుందని అలా చేయడం ద్వారా రైతులకు అధిక లాభాలు వస్తాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.వో.లు. వినయ్, సుధ, నిఖిల్, ప్రశాంత్, రాజేశ్వరి, ఫీల్డ్ ఆఫీసర్ వినయ్ కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ ఆంజనేయులు, మండల పరిధిలోని రైతులు పాల్గొన్నారు.

## బోనస్‌తో రైతులకు ప్రోత్సాహం

**కొడంగల్, ఏప్రిల్ 25ప్రభాతవార్త:** ప్రభుత్వ మద్దతు ధరతో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో క్వింటాల్ సన్నరకం వడ్లకు రూ.500 బోనస్ అందిస్తు రైతులను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని తహశీల్దార్ విజయ్‌కుమార్, ఎంపీడీఓఉషశ్రీ, పీఏసీఎస్ అధ్యక్షులు కట్కం శివకుమార్ గుప్తఅన్నారు. శుక్రవారంమండలపరిధిలోని అప్పాయిపల్లి రైతు వేదికలో గ్రామస్నేహసంఘం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ(ఎస్‌ఈఆర్పీ) అద్వర్యంలో వరిధాన్యంకొనుగోలుకేంద్రాన్ని ప్రారంబించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ మద్దతుతో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార క్రమంలో ఏపీఎం వెంకన్న, సీసీ వాణిశ్రీ, గ్రామ సంఘం అధ్యక్షురాలు లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# చలో వరంగల్ రజోత్సవ సభను విజయవంతం చేయాలి

### మాజీ జడ్పీటీసి దశరథ్ నాయక్



మాజీ జడ్పీటీసీ జర్పుల దశరథ్ నాయక్

**కడ్తాల్ ఏప్రిల్ 25, ప్రభాతవార్త :** ఈనెల 27న వరంగల్ జిల్లాలోని ఎల్కతుర్తిలో నిర్వహించబోతున్న బీఆర్ఎస్ 25వ రజతోత్సవ సభకు కడ్తాల్ మాజీ జెడ్పిటిసి, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం కడ్తాల్ మండల గిరిజన మహిళలు కదం తొక్కారు. కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలంలో పోచమ్మ గడ్డ గ్రామపంచాయతీ నుండి ఇంటింటికి తిరిగి గడపగడపకు బొట్టు పెట్టి ప్రతి మహిళ సభకు హాజరుకావాలని ఆహ్వానించారు. వరంగల్ సభకు కల్వకుర్తి నియోజకవర్గంలోని 212 తాండాల నుండి ప్రతి గిరిజన సోదర సోదరీమణులు భారీ సంఖ్యలో తరలిరావాలని ప్రతిజ్ఞ చేశారు.

మళ్లీ కెసిఆర్ ను సిఎం చేసేంతవరకు తమ పట్టును విడబోమని గుర్తు చేశారు. తెలంగాణ రాకముందు తాండాలకు గుర్తింపు ఉండేది కాదని, కనీసం గుక్కెడు మంచినీళ్లు తాగుదామన్నా కూడా దొరకని పరిస్థితి ఉండేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షతో తెలంగాణ రాష్ట్రం సాధించిన తర్వాత గిరిజనులకు ప్రత్యేక గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేసి, మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి మంచినీరు అందించిన ఘనత కేసిఆర్ కు దక్కుతుందని అన్నారు. అంతేకాకుండా ఆరు శాతం ఉన్న రిజర్వేషన్లను 10 పెంచి అన్ని రకాలుగా ప్రోత్సహించిన కేసిఆర్ మళ్ళీ అధికారంలోకి వచ్చేంతవరకు తమ పోరాటంఆగదని సూచించారు. దానితోపాటు తమ ఆరాధ్య దైవమైన సేవాలాల్ మహారాజ్ జయంతిని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించేలా చేసిన ఘనుడు కేసీఆర్ అని సూచించారు. ప్రస్తుత కాంగ్రెస్ పాలన చూస్తుంటే గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తెలంగాణ ప్రజలు ఎలాంటి ఇబ్బందులను ఎదుర్కొన్నామో రేవంత్ సర్కార్ మళ్లీ ఇప్పుడు ఆ పరిస్థితులను పునరావృతం చేస్తుందని సూచించారు. అడుగులు అడుగేస్తూ అందరిని కలుపుకుంటూ కదంకదం తొక్కి తెలంగాణ రాష్ట్ర ప్రధాన ప్రియతమ నాయకుడు కెసిఆర్‌ని మళ్లీ సీఎంచేసేంతవరకు అలుపెరగని పోరాటం చేస్తామని దశరథ్ నాయక్ అన్నారు.

# ఘనంగా లక్ష్మీ నారాయణస్వామి కళ్యాణోత్సవం



వెంకటాపూర్ గ్రామంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి

**తలకొండపల్లి ఏప్రిల్ 24, ప్రభాతవార్త;**
తలకొండపల్లిమండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో గల శ్రీలక్ష్మి నారాయణ స్వామి దేవాలయంలో గురువారం నాడు లక్ష్మీనారాయణ స్వామి కళ్యాణోత్స వాన్నిఘనంగానిర్వహించారు. ప్రతిఏటా నిర్వహించే ఈ ఉత్సవాల్లో భాగంగా గురువారం నాడుపెద్దఎత్తునకళ్యాణోత్స వాన్నినిర్వహించారు. ఈ కళ్యాణోత్స వానికికల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌లు ముఖ్యఅతిథిగా హాజరైనారు. నరసింహాశర్మ బృందం అయ్యగారు ఆధ్వర్యంలో నిర్వహించిన కళ్యాణోత్స వాన్ని భక్తులుగ్రామ ప్రజలు తిలకించారు. అనంతరంస్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దేవాలయాలకు ధూప దీప నైవిద్యాలకు ఇచ్చే విధంగా ఈ దేవాలయాన్ని గుర్తించి నిధులు ఇప్పించేందుకు కృషి చేస్తానన్నారు. అనంతరం భక్తులందరికీ ఉచితంగా అన్నదానం ఎర్రోళ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

విటల్ వనిజ విటల్ వనజ సొప్పరి శీను యాదయ్య తిరుపతి అనంతరం గ్రామ మాజీ సర్పంచ్ పయ్యావుల రమేష్ యాదవ్, దేవాలయ కమిటీ చైర్మన్ శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో దేవాలయ ఆవరణంలో స్వామి వారి శాలువాలతో భక్తులకు ఘనంగా సన్మానించారు.

కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, గ్రామ మాజీ సర్పంచ్ పయ్యావుల రమేష్ యాదవ్, దేవాలయకమిటీ శేఖర్ గౌడ్,, అంజిరెడ్డి, సింగల్ విండో చైర్మన్ గట్ల కేశవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డోకూరు ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాస్ యాదవ్, ఆంజనేయులు, చప్పరి సంతోష, తిరుపతి, శ్రీశైలం యాదవ్, లక్ష్మీనారాయణ విజయకుమార్, వెంకట్ రెడ్డి, అజీజ్, కృష్ణ ,పవన్, మహేష్, శేఖర్ ,వెంకటయ్య తదితరులు ఉన్నారు.

## వరంగల్ బిఆర్ఎస్ సభకు పాదయాత్ర



**తలకొండపల్లి ఏప్రిల్ 22 ,ప్రభాతవార్త;**
ఈనెల27నబిఆర్ఎస్‌పార్టీరజతోత్సవ మహాసభ వరంగల్ లో నిర్వహిస్తున్న ందున ఈ మహాసభకు తలకొండపల్లి మండలం నుంచి బిఆర్ఎస్ పార్టీ నాయకులు పిఈటి మల్లేష్ ఆధ్వర్యంలోనిబిఆర్ఎస్ మిత్ర బృందం పాదయాత్రతో బయలుదేరింది. తలకొండపల్లి మండలం దేవుని పడకల్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ గ్రామ మాజీ కమిటీ అధ్యక్షులు పిఈటి మల్లేష్ ఆధ్వర్యంలోని బి అరె ఎస్ నాయకులు సోమవారం రాత్రి స్థానిక దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పాదయాత్ర ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి బి.ఆర్.ఎస్ మండల అధ్యక్షులు కుమ్మరి శంకర్ ముఖ్యఅతిథిగా హాజరై పాదయాత్ర చేస్తున్న ఐదు మంది బి ఆర్ఎస్ కార్యకర్తల ను అభినందించి స్వాగతం పలికారు. . ఈ పాదయాత్ర ఈనెల 27న వరంగల్ లో నిర్వహించే టిఆర్ఎస్ మహాసభకు హాజరై పాదయాత్ర ముగిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కుమ్మరి శంకర్, గ్రామ కమిటీ అధ్యక్షులు అంబటి రమేష్ అంబటి లింగయ్య గౌడ్ లక్ష్మయ్య మహేష్ గౌడ్ స్వామి గౌడ్ పులిజాల వెంకటయ్య గౌడ్ డీజే కుమార్ మహేష్ శ్రీకాంత్ పద్మ రామకృష్ణ బాలయ్య రాజమోళి లక్ష్మయ్య పాల్గొన్నారు.

## కెటిఆర్‌ను కలిసిన ఉప్పల వెంకటేష్



**తలకొండపల్లిఏప్రిల్ 25, ప్రభాతవార్త;** రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ శుక్రవారం నాడు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను హైదరాబాదులోని నందిని నగర్ లోని తన స్వగృహంలో కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్ వారితో మాట్లాడుతూ ఈనెల 27న పార్టీ రజతోత్సవం జరుపుతున్నందున పెద్ద ఎత్తున కార్యకర్తలను వరంగల్ సభకు తరలించాలని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లి హామీలు నెరవేర్చే విధంగా ఏ ప్పటికప్పుడు ముందుండాలని ఈ సందర్భంగా వారికి సూచించారు. అనంతరం కేటీఆర్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ రాష్ట్ర మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్, డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్, సర్పంచ్ల సంఘం మాజీ మండల అధ్యక్షులు గోపాల్ నాయక్, బిఆర్ఎస్ నాయకులు ఓరుగంటి వెంకటరెడ్డి, దారముని గణేష్ బుచ్చిబాబు, వంశి తదితరులు ఉన్నారు.

## మలేరియా మహమ్మారిని తరిమేద్దాం

కొడంగల్, ఏప్రిల్ 25ప్రభాతవార్త




కొడంగల్‌లో మలేరియా నిర్మూలనపై ర్యాలీ నిర్వహిస్తున్నదృశ్యం

ఇంటిపరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ మలేరియా బారిన పడకుండా తరిమేద్దామనిజిల్లా డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ రవీంద్రయాదవ్ పిలుపునిచ్చారు. మలేరియా నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం కొడంగల్ నర్సింగ్ కళాశాల విద్యార్థులతో కలిసి అంవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమతమ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటూ దోమ కాటుకు గురికాకుడా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పకీరప్ప, బుష్రా, ఫాతిమా, మధుసుదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి చక్రం పురస్కారాలు అందజేత



**మేడ్చల్, ఏప్రిల్ 25. ప్రభాతవార్త :** మేడ్చల్ బస్ డిపోలో శుక్రవారం ప్రగతి చక్రం పురస్కారాల కార్యక్రమం నిర్వహించారు. గత మార్చి నెలలో అత్యధిక ఇన్సెంటీవ్ సాధించిన కండక్టర్లు, డ్రైవర్లతో పాటు బ్రేక్ డౌన్ లేకుండా బస్సుల నిర్వహన చేపట్టిన మెకానిక్‌లు, శ్రామికులకు డిపో మేనేజర్ సుధాకం పురస్కారాలతో పాటు ప్రసంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారిని శాలువాతో సత్కరించారు. డిపో అసిస్టెంట్‌మేనేజర్ రామారావు, అసిస్టెంట్ ఇంజనీర్ స్నేహలత, సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా న్యాయమూర్తి కి సన్మానం

**ఆమనగల్లు, ఏప్రిల్25, ప్రభాతవార్త:**
రంగారెడ్డి జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తినీశుక్రవారంబార్‌అసోసియేషన్ సభ్యులు మర్యాద పూర్వకంగాకలుసుకున్నారు. జిల్లా న్యాయమూర్తిగా నియమించబడిన కర్ణకుమార్ బాధ్యతలుచేపట్టిన సందర్భంగా ఆమనగల్లు బార్ అసో సియేషన్ అధ్యక్షులు అండేకార్ యాదిలాల్ ఆధ్వర్యంలో కలిశారు. ఈ మేరకు నూతన న్యాయమూర్తిని పూలమాలలు, శాలువాలతో అభినందిస్తూ సత్కరించారు. అనంతరం ఆమనగల్లు బార్ అసోసియేషన్ న్యాయవాదులతో కలిసి వినతి పత్రం అందజేశారు. జిల్లా కోర్టును రంగారెడ్డి కోర్టుకే అనుసంధించాలని వినతిలో కోరినట్లు వారు పేర్కొన్నారు.

# నంది వనపర్తిలో వరాహాల బెడదపై గ్రామస్థుల ఫిర్యాదు



నంది వనపర్తి గ్రామ కార్యదర్శికి వినతి పత్రం అందజేస్తున్న గ్రామస్తులు

**యాచారం, ఏప్రిల్25, ప్రభాతవార్త :**
పండించిన పంటలకు ప్రకృతే కాదు పందులు కూడా నాశనం చేస్తూ రైతులను తీవ్రఇబ్బందులకుగురిచేస్తున్నాయనియాచారం మండల పరిధిలోని నందివనపర్తి గ్రామ ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ గ్రామ కార్యదర్శి శుక్రవారం వినతి పత్రం అందజేశారు. గ్రామంలో పందుల పెంపకం దారులకు పలుమార్లు విజ్ఞప్తి చేసినవారు పట్టించకపోగా నిర్లక్ష్యం చేస్తున్నారని రైతులు గ్రామంలోని ప్రజలు తమబాధను గ్రామకార్యదర్శితో వెళ్లబుచ్చుకున్నారు. గ్రామ సమీపంలో వ్యవసాయ పొలాల్లో వరి ధాన్యం మొలకెత్తి సమయంలో పందులు వెళ్లి తీవ్ర నష్టాన్ని కలిగిస్తున్నాయని అంటున్నారు.

మొలకెత్తిన వరి ధాన్యాన్ని చిందర వందరం చేస్తున్నాయని దీంతో సమయానికి వరి నాట్లు వేయకపోవడంతో తీవ్ర నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కూరగాయల పంటలకు తప్పని తిప్పలుగా మారిందని కూరగాయలు తినేసి మొక్కలను చిందరవందరం చేసి వాటిని పనికిరాకుండా చేస్తున్నాయని ఆరోపిస్తున్నారు.

గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ధాన్యాన్ని ఎండబెట్టేటి సమయంలో పందుల బెడదతో సతవతమవుతున్నామని రైతులు ఇబ్బందులు పడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఎంపీడీవో వినయ్ కుమార్ ఆధ్వర్యంలో పందులను గ్రామంలో లేకుండా చేసి ప్రశాంత వాతావరణ నెలకొల్పారని నేడు పరిస్థితి చేయి దాటిపోయిందని తక్షణమే ఉన్నతాధికారులు పందుల పెంపకదారులకు ప్రత్యామ్నాయ ఏర్పాటుచేయాలిలేదాపందులులేకుండా చేయాలని గ్రామంలో పరిసరాలన్నీ అపరిశుభ్రంగా ఏర్పడి తీవ్ర అనారోగ్య వాటిల్లుతుందని ప్రజలప్రాణాలతో వ్యాపారం కోసం పందుల పెంపక దారులు చెలగాటం ఆడారాదని మండిపడ్డారు. గ్రామసెక్రెటరీ శ్రీనివాస్ స్పందిస్తూ పెంపకదారుల అందరికీ నోటీసులు అందజేసి త్వరలో చర్యలు చేపడతామని పేర్కొన్నారు. గతంలో తనపనిచేసినకందుకూరు మండలంలో పందుల వలన ఓ చిన్నారి మృతిచెందడంతో అక్కడ పందులు లేకుండా చేశానని ఇక్కడ కూడా తక్షణం పని పూర్తి చేస్తాననీ ప్రజలకు స్థానికులకు హామీ ఇచ్చారు.

## నూతన ఉత్సాహంతో కాంగ్రెస్ శ్రేణులు




యాచారంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

**యాచారం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలో వచ్చాక ఎన్నో ఒడిదుడుకుల మధ్య నేడు సుస్థిరంగా పాలన జరుగుతుందనికాంగ్రెస్‌పార్టీశ్రేణులుఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుత న్నారు. ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, పలు సంక్షేమ పథకాలు రైతులకు రుణమాఫీ లాంటివి లబ్ధి చేకూరడంతో ప్రజలు కాస్త నమ్మకాన్ని తెచ్చుకొని విశ్వసంతో ఉన్నారని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇందిర మహిళలు నిరుపక్షపాతంగా అర్హులైన నిరుపేదలకే అందించేందుకు ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మయిలు లబ్ధిదారులు ఎంపిక జరుగుతుందని అందులో ఏలాంటి సందేహం లేదని కేవలం పేదలకు ఇల్లు లేని వారికి ఒంటరి మహిళదివ్యాంగులుగ్రామపంచాయతీ కార్మికులకు మాత్రం ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలుస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వం పై విశ్వాసం రావాలంటే సంక్షేమ పథకాలను త్వరితగతిగా లబ్ధిదారులకు చేకూరాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కోరుచున్నారు. రియల్ వ్యాపారం అంతంతే ఉంది, స్థానిక సంస్థల ఎన్నికలు జరగకపోవడం, నిరుద్యోగ రాజకీయ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు ఎన్నికలు జరగాలని కోరుకుంటున్నారు. సర్పంచ్ ఎంపీటీసీ ఉపసర్పంచ్ వార్డ్ మెంబర్ తదితర పదవుల కోసం ఎంతోగానో ఏదిరి చూస్తున్నా చోటే మోటే రాజకీయ నాయకులు తీవ్ర ఆసంతృప్తిసంతృప్తి ఉన్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వం భవిషత్ దృష్టిలో పెట్టుకొని ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రజలు ప్రజా ప్రతినిధులు కోరుతున్నారు.

### భూభారతి చట్టంపై రైతులకు అవగాహన సదస్సు

**దుద్యాల్, ఏప్రిల్25, ప్రభాతవార్త:** మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నేడు ఉదయం 10 గంటలకు భూభారతి చట్టంపై రైతులకు అవగాహనసదస్సు నిర్వహించ నున్నట్లు ఎమ్మార్వో కిషన్ ప్రకటన విడుదల చేశారు..రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ధరణి స్థానంలో భూభారతిచట్టాన్ని తీసుకువచ్చిందనిచట్టంలోని అంశాల ు, రెవె న్యూ పరమైన సమస్యలు, పరిష్కారాలుతెలుసుకోవడానికిఅవగాహన సదస్సు నిర్వహించ డం జరుగుతుంది అన్నారు. కార్యక్రమం జిల్లా కలెక్టర్, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో జరుగుతుందని అన్నారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు, రైతులు, రైతు సంఘాల నాయకులు, స్వచ్ఛంద

### ముగిసిన చెన్నకేశవ స్వామి వీధి నాటకం



వీధి నాటకాన్ని ప్రదర్శిస్తున్న కళాకారులు ,తిలకిస్తున్న ప్రజలు

**దుద్యాల్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** మండల పరిధిలోని అల్లిఖాన్ పల్లిలో నాలుగు రోజుల పాటు కొనసాగిన శ్రీ చెన్నకేశవస్వామి వీధి నాటకం ముగిసింది. నాలుగు రోజులపాటు నాటక బృందం సభ్యులు అత్యంత భక్తిశ్రద్ధలతో చెన్నకేశవ స్వామి జీవిత చరిత్ర ు చక్కటి వేషధారణలో భక్తులకు కళ్లకు కట్టినట్లు వివరించారు. చివరి రోజు కావడంతో గ్రామ పెద్దలు, పాత్రధారులు, పాత్రికేయులు శాలువాలతో సన్మానించి, నాటకాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా నాటక ఉపాధ్యాయుడు ఆంజనేయులు మాట్లాడుతూగ్రామాల్లో వీధినాటకాలుపూర్తిగా అంతరిస్తున్నాయని, సినిమాలపైమక్కువపెంచుకుంటున్నారని అన్నారు. వీధినాటకాలు సినిమాల కంటే అత్యంత ప్రఖ్యాతిగాంచినవని ప్రజలు వీధినాటకాలపై మరింత ఆసక్తి పెంచుకోవాలని కోరారు. వివిధ రకాల కళారూపాలు కలిగిన కళాకారుల ఆటలతో అలరించారు. నాటకాన్ని వీక్షించడానికి చుట్టుపక్కల గ్రామాలకు చెందిన ఆసక్తికలిగిన భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై వీక్షించారు.

## ఛలో వరంగల్‌కు తరలివెళ్దాం

**కొందుర్గు, ప్రభాతవార్త, ఏప్రిల్ 25 :** భారత రాష్ట్ర సమితి ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రజతోత్సవ సభకు మండలం నుండి అధిక సంఖ్యలో తరలివెళ్లి విజయవంతం చేద్దామని ఆ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు ఎలుగంటి శ్రీధర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్‌లు ఒక ప్రకటనలో కార్యకర్తలను కోరారు. మండల కేంద్రం నుండి వరంగల్ వెళ్లేందుకుపార్టీ తరపున బస్సులసౌకర్యం ఉంటుందని, మండల పరిధిలోని భారతరాష్ట్రసమితినాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, యువకులు, అభిమానులు అధిక సంఖ్యలో తరలివెళ్లి సభను విజయవంతం చేద్దామని వారు పిలుపునిచ్చారు.

### ఎల్ ఆర్ ఎస్ ఫీజును చెల్లింపునకు ఐదు రోజులుగడువు

**కేశంపేట ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** లేఅవుట్ లేని ప్లాట్ల బాధితులు 25 శాతంఫీజు చెల్లించి ఐదురోజుల లోపు తమ తమ ప్లాట్లను క్రమబద్ధించు కోవాలని అందుకు గడువు కేవలం ఐదు రోజులు మాత్రమే ఉందని ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి తెలిపారు. మండలంలో మొత్తం 10200 లేఅవుట్లు లేని ప్లాట్లు ఉన్నాయని అందులో నుండి గురువారం వరకు 3219 ప్లాట్ల యజమానులు25 రాయితీ చెల్లించి వారి ప్లాట్లను రెగ్యులరైజేషన్ చేసుకున్నారు. మిగిలినవారు ఈ నెల 30వ తేదీ వరకు చెల్లించేవారి ప్లాట్లను రెగ్యులరైజేషన్‌చేసుకోవాలని ఆయన తెలిపారు. ఎంపీఓకిష్టయ్య, ఆయాగ్రామాల పంచాయతీ కార్యదర్శులుపాల్గొన్నారు.

## కరాటే విద్యార్థులకు బెల్టులు ప్రధానం



విద్యార్థులకు బెల్టులు ప్రధానం చేస్తున్న మాస్టర్ నందు

**జిల్లేడు చౌదరిగూడ, ఏప్రిల్25, ప్రభాతవార్త:** జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలో శుక్రవారం కరాటే విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి బెల్టులు ప్రధానం చేసినట్లు మాస్టర్ నందు తెలిపారు. బ్రూస్లి కుంగ్ ఫూ మార్షల్ ఆర్ట్స్ ఆకాడమి ఆబ్యాస్ విద్యాపిఠం పాఠశాలకు చెందిన 12మంది విద్యార్థులకు బెల్టులు అందజేసినట్లు ఆయన తెలిఎపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

### వేసవి సెలవులు సద్వినియోగం చేసుకోవాలి

**చేవెళ్ల, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** వేసవి సెలవుల్లో యువతి యువకులు డాన్స్ స్కూల్‌ను సద్వినియోగం చేసుకోవాలని డాన్స్ మాస్టర్ మోయిన్ పిలుపునిచ్చారు. శుక్రవారంచేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలో కేసారం గ్రామానికి చెందిన కాసుల రామ్ లక్ష్మీ గౌడ్‌లు ఏర్పాటు చేసిన డాన్స్ స్కూల్‌ను డాన్స్ మాస్టర్ మోయిన్ ప్రారంబించారు. ఈ సందర్భంగా డాన్స్ మాస్టర్‌మోయిన్ మాట్లాడుతూ చేవెళ్ల పరిసర ప్రాంతాల యువతి యువకులు డాన్స్ స్కూల్‌లో చేరి డాన్స్ నెర్చుకోవాలన్నారు. వేసవి సెలవుల్లో విద్యార్థులు తమ సమయాన్ని వృథా చేసుకోకుండా డాన్స్ శిక్షణను అభ్యసించాలన్నారుస్పెషల్ గెస్ట్ క్రాంతికుమార్, నరేష్‌స్వరో, సాయి చైతన్య హైస్కూల్ ప్రిన్సిపాల్‌నర్సింహరెడ్డి, ఏడియన్ డాన్స్ స్టూడియో నిర్వహకుడు కాసులరామ్‌లక్ష్మీగౌడ్, కేసారంగ్రామస్తులుకాసుల రాముగౌడ్, సుధాకర్, విఠల్ ప్రసాద్‌గౌడ్, రాఘవేందర్‌రెడ్డి, శ్రీనివాస్, నాగార్జునరెడ్డి, మహేందర్‌రెడ్డి, పృధ్వీరాజ్, ఖలీల్, లహరి, అంజయ్య, కిష్టయ్య, రిథమ్‌గౌడ్‌లు పాల్గొన్నారు.

## భైరంపల్లిలో ఘనంగా వార్షికోత్సవాలు



భైరంపల్లిలో ర్యాలీగా వెళ్తున్న బోనాలు

**కొందుర్గు, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:**
మైసమ్మ దేవత, బొడ్రాయి ప్రతిష్ఠ వార్షికోత్సవం సందర్భంగా ఘనంగా ఉత్సవాలు నిర్వహించారు. కొందుర్గు మండల పరిధిలోని భైరంపల్లి గ్రామంలో మైసమ్మ దేవత, బొడ్రాయి ప్రతిష్ఠ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం మైసమ్మదేవతకు బండ్ల బోనాలు కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా దేవాలయాన్ని రంగురంగుల విద్యుత్‌దీపాలతో, ఎడ్లబండ్లను రంగులతో అలంకరించి ఉత్సాహంగా బండ్లు, బోనాలతో దేవాలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. మహిళలు తెలంగాణ సంప్రదాయ పద్ధతిలో బోనాలను ముస్తాబు చేసి నైవేద్యాన్ని సమర్పించారు. కొందరు మహిళలు రకరకాల నైవేద్యాలనుచేసి అమ్మవారికి సమర్పించి మొక్కుబడిని తీర్చుకున్నారు. బోనాలపండగ సందర్భంగా ఆ గ్రామమంతా బంధుమిత్రులతో కళకళలాడింది. ఉత్సవాలలో గ్రామ మాజీ సర్పంచ్ ఆంజనేయులు, వివిధ పార్టీల నాయకులు నాగులపల్లి రామయ్య, కుంటోళ్ల శేఖర్, యాదగిరి, నరసింహులు, కిష్టయ్య, గణేష్, సిద్ధు, శంకర్, చిన్నయ్య, శ్రీకాంత్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదులను ఉరితీయాలి



ఆమనగల్లులో ర్యాలీ నిర్వహిస్తున్న ముస్లింలు

**ఆమనగల్లు, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:**
జమ్ముకశ్మీర్లోని అనంత్‌నాగ్ జిల్లా పహల్గాం పర్యాటక ప్రాంతం బైసరన్‌లో పర్యాటకులను బలి తీసుకున్న ఉగ్రవాదులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని, ఈదుర్ఘటన అత్యంత హేయమైన చర్యని ఆమనగల్లు ముస్లింలు అన్నారు. నరమేధానికి పాల్పడిన హంతకులను వెంటనే ఉరితీయాలని కోరుతూ శుక్రవారం జామియా మజీద్, ముస్లిం మైనార్టీల ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన చేపట్టారు. మధ్యాహ్నం నమాజు అనంతరం పట్టణంలో శాంతి ర్యాలీ చేపట్టారు. అమరులైన వారి ఆత్మకు శాంతిచేకూరాలని ప్రార్థించారు. హిందుస్థాన్ జిందాబాద్, పాకిస్తాన్ ముర్దాబాద్ అంటూ నినాదాలు చేశారు. ఉగ్రవాదులను ఉరితీయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జామియా మజీద్ కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ మాసూమ్, అబ్దుల్ ఖలీల్, సయ్యద్ ఖలీల్, జహంగీర్, నయుం, జబ్బార్, ఎంఏరహీం, ఎంఏ కలీం, అలీమ్, కలీం, అల్తాఫ్, మజీద్ ఖురేషి, అజ్జు, చాంద్, అహ్మద్, జహంగీర్ పాషా, ఇస్మాయిల్, ఆరిఫ్, అసద్, అమీర్ పాషా, రావూఫ్, షాబు, తదితరులు ఉన్నారు.

## షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలో 1010 యువవికాస్ దరఖాస్తులు

**-మున్సిపల్ కమిషనర్ సునీత వెల్లడి**

**షాద్‌నగర్ రూరల్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తుల గడువు ఈనెల 24తో ముగిసిందని షాద్‌నగర్ మున్సిపల్ కమిషనర్ సునీత తెలిపారు. ఈమేరకు ఆమె శుక్రవారం స్థానిక మీడియాతో మాట్లాడుతూ... షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలోని 28 వార్డులకు గాను 1010 దరఖాస్తులు వచ్చాయని, అందులో అత్యధికంగా 3వ వార్డు నుంచి 82 దరఖాస్తులు రాగా అత్యల్పంగా 24వ వార్డునుంచి 11 వచ్చాయని, 20వ వార్డు నుంచి ఒక్క దరఖాస్తు రాలేదని దరఖాస్తుల వివరాలను వార్డులవారీగా మీడియాకు వివరించారు. ఈరాజీవ్ యువ వికాసం ద్వారా ఎంతోమంది యువతకు లబ్ది చేకూరుతుందని అన్నారు. మున్సిపల్ పరిధిలో వచ్చిన మొత్తం దరఖాస్తులను ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనార్టీలవారీగా పూర్తిగా పరిశీలించి ఉన్నతాధికారులకు పంపించడం జరుగుతుందని ఆమె తెలిపారు.

## నీటిసంరక్షణ, భూగర్భజలాలను పెంచడమే లక్ష్యం

**-డిఆర్‌డివోఏ శ్రీనివాస్**



వాటర్ షెడ్ యాత్రను ప్రారంభిస్తున్న డిఆర్‌డిఓ శ్రీనివాస్

**వికారాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:**
నీటిసంరక్షణ, భూగర్భజలాలు పెంచడమే లక్ష్యమని డిఆర్‌డివోఏ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం వికారాబాద్‌మండలంలోని పులిమద్దిగ్రామంలో వాటర్‌షెడ్ యాత్ర ప్రారంభకార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా డిఆర్డిఓ మాట్లాడుతూ, వాననీటిని సంరక్షించి భూగర్భజలాలు పెంచడమే వాటర్‌షెడ్ పథకం ముఖ్య ఉద్దేశమని అన్నారు. వాటర్‌షెడ్ పథకం కింద చేపట్టిన పలుపనులు ప్రదర్శించారు. రాబోయే తరాలవారికి సురక్షిత మంచినీటిని అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, మొక్కలు నాటి ఇంకుడుగుంతల ద్వారా భూమిలోకి నీటిని ఇంకించేపద్ధతిని అలవాటు చేసుకోవాలన్నారు. ప్రజలుకూడా ఇంటివద్ద నీటిని పొదుపుగా వాడాలన్నారు. నీటి సంరక్షణకు ప్రతి ఒక్కరూ పూనుకోవాలని పిలుపునిస్తూ ఈ సందర్భంగా ప్రజలచేత ప్రతిజ్ఞ చేయించారు. నీటి సంరక్షణపై విద్యార్థులు వ్యాసరచన, పెయింటింగ్స్ పలువురిని ఆకట్టుకుంది. అనంతరం విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందించారు. కార్యక్రమంలో డిఆర్డివో ఎ.శ్రీనివాస్, డిపివో జయసుధ, ఎడి గ్రౌండ్‌వాటర్ రవి, ఎంపిడివో డాక్టర్ వినయ్ కుమార్, ఎంపివో డానియల్, ప్రాజెక్ట్ ఆఫీసర్ సతీష్‌రెడ్డి, ఎస్బీఎం లక్ష్మి, స్థానిక నాయకులు రాజశేకర్‌రెడ్డి, మాజీసర్పంచ్‌లు మాదవరెడ్డి, శివయ్య, మాజీ ఎంపిటిసి అనసుజ ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## కొడంగల్ బస్టాండ్‌లో జోరుగా దొంగతనాలు

**-మహిళల మెడలో బంగారు నగల చోరీ**

**కొడంగల్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:**
కొడంగల్ ఆర్టీసీ బస్టాండ్‌లో దొంగతనాలు జోరుగా కొనసాగుతున్నాయి. బస్టాండ్‌లో రద్దీగా ఉండే బస్సులు ఎక్కుతున్న సమయంలో విలువైన బంగారునగలు చోరీకి గురవుతున్నాయి. ప్రతినిత్యం సెల్‌ఫోన్‌లు చోరీకి గురికావడంతో పాటు శుక్రవారం మండల పరిధిలోని టేకుల్‌కోడ్‌కు చెందిన మహిళ రాములమ్మ తాండూర్‌కు వెళ్లేందుకు కొడంగల్ బస్టాండ్‌లో బస్సు ఎక్కుతున్న సమయంలో ఆమె మెడలోంచి తులంకు పైగా బంగారు నగలు దోచుకెళ్ళారు. అదేసమయంలో మరోమహిళ బస్సు ఎక్కుతున్న సమయంలోనే మహిళ మెడలోంచి నగలను కొట్టేసే క్రమంలో విధులు ముగించుకొని అదేబస్సు ఎక్కుతున్న ఓ కానిస్టేబుల్ చూసి నగలు కొట్టేస్తున్న మహిళను పట్టుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఇలా ప్రతినిత్యం బస్టాండ్‌లో జోరుగా చోరీలు జరుగుతండడంతో ప్రయాణికులు లబోదిబోమంటున్నారు. ఆర్టీసీ బస్టాండ్‌లో సిసి కెమెరాలు ఏర్పాటుతోపాటు పోలీసులు గట్టినిఘా ఉంచేలా చర్యలుతీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# ఘనంగా ప్రారంభమైన లక్ష్మీనృసింహుని బ్రహ్మోత్సవాలు



సామివారిలో సేవలో మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

**కీసర, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:**
చీర్యాల లక్ష్మీనృసింహస్వామి సప్తాదశ వార్షికోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం నవ కలశాభిషేకం విష్వక్సేన పూజ అగ్నిప్రతిష్ఠతో సుదర్శనహోమం వేద పండితుల మంత్రోచ్చాటనల మధ్య ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ బ్రహ్మోత్సవాలను ఘనంగా ప్రారంభించారు. నగరం నలుమూలల నుండి భక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్వామివారి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చైర్మన్ అన్ని ఏర్పాట్లు చేశారు.

**స్వామివారి సేవలో ప్రముఖులు..**
చీర్యాల లక్ష్మీనృసింహస్వామి ఆలయంలో జరుగుతున్న సప్తాదశవార్షికోత్సవాలలో శుక్రవారం మేడ్చల్ మల్కాజిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, రామగుండం ఎమ్మెల్యే దంపతులు మఖన్‌సింగ్, మనాలిఠాకూర్, ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్, కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు గోషామహల్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే సునీతారావు తదితరులకు ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ వేద పండితులతో కలిసి పూర్ణకుంభంతో స్వాగతం పలికి స్వామివారి శేష వస్త్రాలు తీర్థప్రసాదాలు అందజేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ధర్మకర్త మల్లారపు హరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వ జూనియర్ కళాశాల

**-షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్ రూరల్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:**
కార్పొరేట్ విద్యాసంస్థలకు ఏమాత్రం తీసిపోకుండా ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు తమ ప్రతిభ కనబరుస్తున్నారని, ఇంటర్ ఫలితాల్లో షాద్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభతో సత్తా చాటారని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఎమ్మెల్యే సారథ్యంలో దాతల సహకారంతో శరవేగంగా ముస్తాబవుతున్న షాద్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణంపనుల్లో భాగంగా శుక్రవారం భవన 2వస్లాబ్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకబృందం విద్యార్థులు సాధించిన మార్కుల వివరాలను ఎమ్మెల్యేకు వివరించారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మీడియాతో మాట్లాడుతూ... జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని మానస 500 మార్కులకు గాను 493 మార్కులతో 98 శాతం సాధించడం అభినందనీయమని ఆయన కొనియాడారు. అదేవిధంగా సీనియర్ ఇంటర్‌లో అయోషబేగం సహితం 96శాతంతో రాణించిందన్నారు. రాబోయే రోజుల్లో విద్యార్థులు మరింత ఉన్నతంగా రాణించి 73శాతాన్ని 100శాతానికి తీసుకు రావడానికి కృషి చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకబృందం, కాంగ్రెస్‌నేతలు చెంది తిరుపతిరెడ్డి, బాబర్‌ఖాన్, ఎండి ఇబ్రహీం తదితరులు ఉన్నారు.

### కళాశాల నిర్మాణంతో అద్భుతాన్ని ఆవిష్కరిస్తాం: ఎమ్మెల్యే శంకర్

**-మూడవ అంతస్తుకు లాంఛనంగా శంకుస్థాపన**

**షాద్‌నగర్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:**
కళాశాల నిర్మాణంలో అద్భుతాన్ని ఆవిష్కరించబోతున్నామని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. పట్టణంలో దాతలసహకారంతో నిర్మిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల ముఖద్వారంపనులను ఆయన ప్రారంభించారు. అదేవిధంగా కళాశాల మూడవ అంతస్తు నిర్మాణ పనులకు శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలను సాధారణంగా కాకుండా అత్యాధునిక సదుపాయాలతో, ఎక్కడా లేనివిధంగా నిర్మిస్తున్నట్లు తెలిపారు. కార్పొరేట్ కళాశాలలస్థాయి సదుపాయాన్ని విద్యార్థులకు కల్పించబోతున్నామని ఆయన వెల్లడించారు. మూడవ అంతస్తు పూజలో సీనియర్ జర్నలిస్టు కస్తూరి రంగనాథ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహ్మద్ అలీఖాన్ బాబర్, కృష్ణారెడ్డి, చెంది తిరుపతిరెడ్డి, శ్రీశైలం తదితరులు కొబ్బరికాయలు కొట్టారు. కార్యక్రమంలో మార్కెట్‌కమిటీ చైర్‌పర్సన్ సులోచన కృష్ణారెడ్డి, కాంగ్రెస్ నాయకులు రఘునాయక్, బసవేశ్వర్, కొత్తూరు సుదర్శన్ గౌడ్, చలివేంద్రంపల్లి రాజు, జంగ నర్సింహులు, కొమ్ము కృష్ణ, ఇబ్రహీం, కెకె కృష్ణ, శ్రీశైలంగౌడ్, యువజనకాంగ్రెస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి అందె మోహన్, గ్రంథాలయసంస్థ చైర్మన్ మదన్‌మోహన్‌రెడ్డి, పులిమామిడి రాజేష్ గౌడ్, జాంగారి రవి, ఖదీర్, ఎలికట్ట మాజీ ఎంపిటిసి శ్రీశైలం, కబీర్, లింగారెడ్డిగూడ అశోక్, ముబారక్, గోపాల్‌నాయక్, నడికూడ యాదగిరి యాదవ్, రాయ్‌కల్ శ్రీనివాస్, వెంకట్, నర్సింహ్మారెడ్డి, టిజి శ్రీనివాస్, మాణిక్యం, మంగ అశోక్, కుమారస్వామి, అన్వర్, సింగారం దర్శన్, సాజిద్, దిలీప్‌కుమార్, అర్జున్ లక్ష్మణ్, పద్మారం వెంకటేష్‌యాదవ్, శ్రీనాథ్, మార్గం రాజేష్, గంగనమోని సత్తయ్య, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**మేడ్చల్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:**
మేడ్చల్‌మండలంలోని అత్వెల్లి విద్యుత్‌సబ్‌స్టేషన్ పరిధిలోని పలుప్రాంతాల్లో నేడు కరెంట్‌సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ ఏఈ ఓప్రకటనలో పేర్కొన్నారు. కరెంట్ లైన్‌లో చెట్లకొమ్మలు కటింగ్ చేస్తున్నందున నేటి ఉదయం 11గంటలనుండి మధ్యాహ్నం 2గంటలవరకు ఎల్లంపేట్, అత్వెల్లి, సోమారం, డబిల్‌పూర్ గ్రామాలతోపాటు మేడ్చల్‌పట్టణంలోని బాలాజీనగర్, కోర్టు ఏరియా, మెట్రోలైనర్ కంట్రీస్‌క్లబ్ ఏరియాలో కరెంట్‌సరఫరా నిలిపివేస్తున్నామని తెలిపారు. అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని విద్యుత్ ఏఈ కోరారు.

## నల్ల బ్యాడ్జీలతో ముస్లింల నిరసన



మజిద్ వద్ద నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తంచేస్తున్న ముస్లింలు

**కోట్‌పల్లి, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:**
కోట్‌పల్లి మండల కేంద్రంలో మజిద్ వద్ద శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక నమాజ్‌లో కాశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రవాదులదాడిలో భారతీయులు చనిపోవడంతో ముస్లింలు అందరూ నల్లబ్యాడ్జీలు, రిబ్బన్లు ధరించి నివాళులు అర్పించారు. వారి కుటుంబసభ్యులకు తమ సంఘీభావాన్ని తెలియజేశారు. భారతీయులపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. నమాజ్ అనంతరం మృతులకు సంతాపసూచకంగా ముస్లింలందరూ రెండునిమిషాల మౌనం పాటించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, ఉగ్రవాదాన్ని పూర్తిగా భూస్థాపితంచేయడం కోసమే కేంద్రప్రభుత్వం ప్రత్యేకచర్యలను చేపట్టాలన్నారు. భద్రతావైఫల్యంపై సమగ్రవిచారణ జరపాలని భద్రతావైఫల్యాలను సమీక్షించాలని కోరారు. పర్యాటకులపై దాడిచేసిన ఉగ్రవాదులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని వారు పేర్కొన్నారు.

## ఎలాంటి త్యాగానికైనా ముస్లింలు సిద్ధం

**-షాద్‌నగర్‌లో ఉగ్రవాదంపై కదంతొక్కిన ముస్లింలు**



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ముస్లింలు

**షాద్‌నగర్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:**
ఉగ్రవాదాన్ని ఇస్లాం ఎంతమాత్రం సమర్థించదని షాద్‌నగర్ ముస్లిం మైనార్టీలు స్పష్టంచేశారు. పహిల్‌గామ్ ఉగ్రవాద దుశ్చర్యపై కదంతొక్కుతూ భారత ప్రభుత్వానికి సంఘీభావం తెలిపారు. ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకలించాలని, దేశానికి ప్రతి ముస్లింపౌరుడు అండగా నిలుస్తాడని సంఘీభావం తెలియజేస్తూ షాద్‌నగర్ పట్టణంలోని పటేల్ రోడ్డులో గల జామియా మజీదు నుండి పట్టణానికి చెందిన వేలాదిమంది ముస్లింలు పెద్దఎత్తున ఆందోళన నిర్వహించారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈఘాతుకానికి పాల్పడిన వారికి దేశరక్షణవ్యవస్థ తగినబుద్ధి చెబుతుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. భారతదేశంలో ముస్లింలు అంతా హిందూ ముస్లిం భాయ్ భాయ్ నినాదంతో ఉన్నారన్నారు. ఉగ్రవాదులను ఈదేశ ముస్లింలతో ముడిపెట్టి చూడవద్దని అన్నారు. పట్టణ మైనార్టీ నేత మహ్మద్ అలీఖాన్ బాబర్, మహ్మద్ ఇబ్రహీం, ముక్తార్ అలీ, అబ్దుల్ జామీ తదితరులు మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు.

**మా మనోభావాలు కించపరచవద్దు..**
పహల్‌గామ్ ఘటనను అడ్డుగా పెట్టుకొని రాజకీయంగా ముస్లింలను టార్గెట్ చేయవద్దని షాద్‌నగర్ పట్టణ మైనార్టీ నేత జమృద్‌ఖాన్ పేర్కొన్నారు. టెర్రరిస్టులు ఎంతోమంది ఎన్నో వర్గాలవారు ఉండవచ్చని, కాకపోతే ముస్లిం మతస్థులనే టార్గెట్‌చేసి దేశంనుండి వారిని వేరుగాచేసే ప్రయత్నం చేయవద్దని కోరారు. ముస్లింలు ఎలాంటి త్యాగానికైనా సిద్ధంగా ఉన్నారని, దేశం కోసం తాము ముందు వరుసలో ఉంటామని పేర్కొన్నారు. అనవసరంగా హిందు ముస్లింల సఖ్యతను దెబ్బతీయకూడదని పేర్కొన్నారు. ఈసందర్భంగా తహసీల్దార్ కార్యాలయంలో ఉగ్రవాదుల చర్యలను ఖండిస్తూ కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతూ తహసీల్దార్ పార్థసారధికి వినతిపత్రం సమర్పించారు. ఈర్యాలీలో హఫీజ్, సయ్యద్, మునావర్ అలీ, అజార్, సయ్యద్, ఇబ్రహీం, బాబర్ అలీఖాన్, సర్వర్ పాషా, స్వామిదాస్, జాకీర్ హుస్సేన్, అసద్, గౌస్‌జానీ, మహబూబ్, ముబీన్‌ఖాన్, ముబారక్ అలీ, కబీర్ అహ్మద్, అలీం, సకిబ్, ముస్తాక్ హుస్సేన్, పాషా, తాహేర్, ఖదీర్, సలీం పాల్గొన్నారు.

# ఆటల్లో క్రికెట్ క్రేజ్ గొప్పది

**షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శంకర్

**షాద్‌నగర్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:**
క్రీడలతో క్రికెట్ ఆటకు ఉన్న క్రేజ్ గొప్పదని షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. షాద్‌నగర్ క్రికెట్ అకాడమీ ఆధ్వర్యంలో సమ్మర్ క్రికెట్ కోచింగ్ క్యాంప్ 2025 కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే ప్రారంభించారు. క్రికెట్ కోచర్స్ రంజిత్, డేవిడ్ (మున్నా), మురళీకృష్ణ, మథిన్, శివ తదితరులు పాల్గొన్న ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే శంకర్ చిన్నారులతో క్రికెట్ ఆడారు. ఎమ్మెల్యే శంకర్ చిన్నారులలోదాగివున్న అసమాన ప్రతిభను ఇలాంటి కార్యక్రమాలద్వారా వెలికితీసి వారిని భవిష్యత్తులో ముందుకు ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రపంచంలో క్రికెట్‌కు ఉన్న క్రేజ్ మరే ఆటకు లేదన్నారు. వేసవి సందర్భంగా చిన్నారులు వృధాగాతిరగకుండా ఇలాంటి శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. షాద్‌నగర్ క్రికెట్ అకాడమీ చేస్తున్న ఈగొప్ప ప్రయత్నాన్ని ఎమ్మెల్యే అభినందించారు. క్రికెట్ శిబిరాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఎమ్మెల్యే జ్ఞాపికలు అందజేశారు. అనంతరం క్రికెట్ కోచ్ రంజిత్ ఎమ్మెల్యే, తదితరులను సన్మానించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సులోచన కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ మహ్మద్ అలీఖాన్‌బాబర్, కాంగ్రెస్ నాయకులు చెంది తిరుపతిరెడ్డి, రఘునాయక్, బసవేశ్వర్, కొత్తూరు సుదర్శన్‌గౌడ్, చలివేంద్రం పల్లి రాజు, జంగ నర్సింహులు, కొమ్ము కృష్ణ, ఇబ్రహీం, కెకె.కృష్ణ, శ్రీశైలంగౌడ్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందె మోహన్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మదన్ మోహన్‌రెడ్డి, పులిమామిడి రాజేష్‌గౌడ్, జాంగారి రవి, ఖదీర్, ఎలికట్ట మాజీ ఎంపిటిసి శ్రీశైలం, కబీర్, లింగారెడ్డిగూడ అశోక్, ముబారక్, గోపాల్ నాయక్, నడికూడ యాదగిరి యాదవ్, రాయ్‌కల్ శ్రీనివాస్, వెంకట్, నర్సింహ్మారెడ్డి, టిజి శ్రీనివాస్, మాణిక్యం, మంగ అశోక్, కుమారస్వామి, అన్వర్, సింగారం దర్శన్, సాజిద్, దిలీప్‌కుమార్, అర్జున్ లక్ష్మణ్, పద్మారం వెంకటేష్‌యాదవ్, శ్రీనాథ్, మార్గం రాజేష్, గంగనమోని సత్తయ్య, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను అప్పగించిన ఎస్సై




సెల్‌ఫోన్ పోగొట్టుకున్నవ్యక్తికి ఫోన్ అప్పగిస్తున్న ఎస్సై అబ్దుల్‌గఫార్

**కోట్‌పల్లి, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:**
కోట్‌పల్లి మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన ఇంటివెనుక వెంకట్ అనే వ్యక్తి 13,10,2024న తన రెడ్మి,ఏ3,ఫోన్‌ను కొత్తపల్లి గ్రామంలో పోగొట్టుకున్నాడు దీంతో వెంకట్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఈమేరకు సిఈఆర్ పోర్టల్ ద్వారా దర్యాప్తు చేసి పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను శుక్రవారం స్థానిక పోలీసు స్టేషన్‌లో ఎస్సై అబ్దుల్‌గఫార్‌కి అప్పగించారు. ఎవరైనా సరే సెల్‌ఫోన్ పోగొట్టుకున్నట్లు అయితే స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సమాచారం అందిస్తే తమ తగ్గర ఉన్న టెక్నాలజీ ద్వారా తిరిగి మొబైల్‌ను రాబట్టే ప్రయత్నం చేయడం జరుగుతుందని ఎస్సై అబ్దుల్‌గఫార్ పేర్కొన్నారు.

## ప్రపంచ మలేరియా దినోత్సవం




ఆమనగల్లులో ర్యాలీ చేస్తున్న వైద్యసిబ్బంది

**ఆమనగల్లు, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:**
ప్రపంచ మలేరియా దినోత్సవం పురస్కరించుకుని ఆమనగల్లు ప్రభుత్వ సిబ్బంది ప్రత్యేక ర్యాలీ నిర్వహించారు. మలేరియా వ్యాధి పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. శుక్రవారం ప్రధాన వీధుల గుండా ర్యాలీ చేపట్టి మలేరియా వ్యాధి ప్రబలకుండా అవలంబించవలసిన విధానంపై అవగాహన కల్పించారు. మలేరియా సోకితే తీసుకోవలసిన జాగ్రత్తలు, పాటించ వలసిన పద్ధతులను వివరించారు. కార్యక్రమంలో డాక్టర్లు మంజులదేవి, మైమునబేగం, నాగరాజు, విజయ, హిహెచ్‌ట తిరుపతిరెడ్డి, వేణు, ఎల్‌టి నాగేశ్వరి, సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు ఘట్‌కేసర్‌లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:**
కరెంట్ పనులు, కొత్త సేవలు విడుదల చేస్తున్న కారణంగా శనివారం కరెంట్ సరఫరాకు అంతరాయం కల్గుతుందని ఉండదని ఏఈ బి.యశ్వంత్‌కుమార్ తెలిపారు. 11 కెవి డానో ఫీడర్ పరిధిలోని ఘణాపూర్, యంనంపేట్ పరిశ్రమలకు ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు, 11 కెవి యంనంపేట్ ఫీడర్‌లోని యంనంపేట్, ఇస్మాయిల్‌ఖాన్‌గూడలో ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు, బాలాజీనగర్ 11 కేవీ ఫీడర్ పరిధిలోని బాలాజీనగర్‌లో ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు, 11 కెవి శివారెడ్డిగూడ ఫీడర్‌లో మధ్యాహ్నం 3:30 గంటల నుంచి 4 గంటల వరకు శివారెడ్డిగూడ, ఘణాపూర్, 11 కెవి చందుపట్లగూడ ఫీడర్ పరిధిలోని ఎదులాబాద్‌లో సాయంత్రం 4:30 గంటల నుంచి 5 గంటల వరకు కరెంట్ ఉండదని వినియోగదారులు గమనించి తమకు సహకరించాలని ఏఈ కోరారు.

## ఉగ్రదాడికి వ్యతిరేకంగా ముస్లింల ప్రదర్శన




ఘట్‌కేసర్‌లో నిరసన ర్యాలీ నిర్వహిస్తున్న ముస్లింలు

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:**
జమ్ముకశ్మీర్‌లో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేసి హతమార్చడాన్ని వ్యతిరేకిస్తూ ముస్లీంలు నిరన ప్రదర్శన జరిపారు. ఘట్‌కేసర్ పట్టణంలో శుక్రవారం జామియా మస్జీదు ముస్లీం సుమ్మా నమాజ్ అనంతరం ఇండియాజెండాలు చేతబూని బ్యానర్‌ప్రదర్శిస్తూ నిరసనర్యాలీ నిర్వహించారు. పాకిస్తాన్ ప్రేరేపిత తీవ్రవాదంతో దేశానికి నష్టం జరుగుతుందని ఉగ్రవాదచర్య హేయమైనదని పేర్కొన్నారు. ఉగ్రవాదాన్ని తుదముట్టించేందుకు ప్రధానమంత్రి నరేంద్రమోడీకి అండగా ఉండాలని నిర్ణయించామనితెలిపారు. పహల్గాంమృతులకు అశ్రునివాళి అర్పించారు. ఈకార్యక్రమంలో పాషాకుర్షిద్, అబ్దుల్‌అజీజ్, అబ్దుల్‌ఖయ్యూమ్, రఫీయుద్దీన్, షారూఖ్, జావిద్, అక్బర్, ఖలీల్, రహమాన్, సోఫియాన్, ఫయిమ్, ఖమర్, సలీం తదితరులు పాల్గొన్నారు.

## నర్సాపూర్‌లో తాగునీటి సమస్య పరిష్కారం

**ఎమ్మెల్యే సునీతారెడ్డి**

**నర్సాపూర్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** పట్టణంలో అమృత్ పథకంలో రెండు వాటర్‌ట్యాంక్‌లు, పైప్‌లైన్ నిర్మాణంతో శాశ్వతంగా తాగునీటి సమస్యపరిష్కారం అవుతుందని ఎమ్మెల్యే సునీతారెడ్డి అన్నారు. శుక్రవారం ఆమె వాటర్‌ట్యాంకులు, పైపులైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. తాగునీటి ఎద్దడిని తీర్చాలని మాజీమున్సిపల్‌చైర్మన్ దుర్గప్ప గారి అశోక్‌గౌడ్ వినతి మేరకు ఎమ్మెల్యే సునీతారెడ్డి సహకారంతో అన్ని వార్డుల్లో తాగునీటి ఎద్దడిని నివారించడానికి అమృత్ పథకంలో రెండు వాటర్ ట్యాంకులను, పైప్‌లైన్‌లను నిర్మిస్తున్నారు. అనంతరం సునీతారెడ్డి మాట్లాడుతూ వాటర్ ట్యాంకులు, పైప్ లైన్ ఏర్పాటుతో నర్సాపూర్ పట్టణంలో తాగునీటి సమస్య శాశ్వతంగా పరిష్కారం అవుతుందన్నారు. ఈపనులను త్వరగా పూర్తిచేయాలని ఎమ్మెల్యే సునీతారెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామకృష్ణారావు, ఏఈ కిష్టయ్య, బిఆర్ఎస్ నాయకులు సత్యంగౌడ్, పట్టణ అధ్యక్షుడు పంబాల బిక్షపతి, మండల అధ్యక్షుడు శేఖర్, బిఆర్ఎస్ నాయకులు సూరారం నరసింహులు, వెంకట నర్సింగరావు, బాల్‌రెడ్డి, విట్టల్, శివకుమార్, జ్ఞానేశ్వర్‌గుప్త, రింగుల ప్రసాద్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెండు బైకులు ఢీకొని ఇద్దరు దుర్మరణం

**నర్సాపూర్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త :** రెండు బైకులు ఢీకొని ఇద్దరు వ్యక్తులు మృతిచెందిన సంఘటన గురువారంరాత్రి నర్సాపూర్ సంగారెడ్డి వెళ్లే రోడ్డు మార్గంలోగల ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంప్ సమీపంలో జరిగింది. ఎస్సై లింగం కథనం ప్రకారం ..సంగారెడ్డి జిల్లా చౌటకూర్ గ్రామానికిచెందిన ఎల్లపొల్ల బాలరాజ్(32) ఈనెల 24న బైక్ పై అల్వాల్ నుండి సొంతగ్రామం చౌటకూర్‌కు వెళుతుండగా ఈక్రమంలోనే నర్సాపూర్ పట్టణానికిచెందిన చింతకుంట నవీన్(26) తన బైక్‌పై దౌల్తాబాద్ నుండి నర్సాపూర్ వస్తున్న క్రమంలో రాత్రిసమయంలో అతివేగంగా అజాగ్రత్తగా నడుపుతూ ఎదురుగా వస్తున్న చౌటకూర్ బాల్‌రాజ్ బైక్‌కు బలంగా ఢీకొట్టింది. దీంతో ఇద్దరు రోడ్డుపైపడగా తీవ్రగాయాలయ్యాయి. ఈప్రమాదంలో బాలరాజు అక్కడికక్కడే మృతిచెందగా. తీవ్ర గాయాలతో రక్తసిక్తమైన చింతకుంట నవీన్‌ను మెరుగైనచికిత్సకోసం హైదరాబాదులోని గాంధీ ఆసుపత్రికి తరలించారు అక్కడి డ్యూటీ డాక్టర్ పరీక్షించి చింతకుంట నవీన్ సైతం మృతిచెందాడని తెలిపారు. అతివేగంగా అజాగ్రత్తగా నడిపి రెండుబైకులు ఎదురెదురుగావచ్చి ఢీకొనగా ఇద్దరి వ్యక్తులు దుర్మరణం చెందారు. మృతుడు బాలరాజ్ భార్య సుమలత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బి.లింగం తెలిపారు.